ప్రజాశక్తి

ఆదివారం అనుబంధం

27 నవంబర్, 2011

Entered

మైనింగ్ మాఫియా

మహా డేంజరస్

హ్యాపీబర్త్‌డే

(2011 నవంబర్ 27 నుంచి
2011 డిసెంబర్ 3 వరకు)

కె. అక్షర
2సం॥, డిసెంబర్-3
సుజాత-విజయ్‌కుమార్
గణేష్‌నగర్-ఉప్పల్

హర్షవర్ధన్
4సం॥, నవంబర్-2007
భాగ్యలక్ష్మి-సురేష్
రావిరాల-రంగారెడ్డి

ఎం.శ్రవణ్ (చిన్న)
1సం॥, నవంబర్-2010
వినోద-జైల్‌సింగ్
కుసుమంచి-ఖమ్మం

బాలలోహిత్
2సం॥, నవంబర్-30
సత్యకుమారి-కృష్ణకిషోర్
జగ్గయ్యపేట-కృష్ణా

జి. స్వప్నిక
4సం॥, నవంబర్-2007
రత్నకుమారి-శివశంకర్
మౌలాలి-హైదరాబాద్

కె. తనయ్‌రెడ్డి
1సం॥, నవంబర్-30
పావని-శ్రీనివాస్‌రెడ్డి
ఎఎస్ఆర్ నగర్-హైదరాబాద్

అనిర్వేష్
నవంబర్
అనిత-వేణుగోపాల్
గోవిందుపల్లి-కరీంనగర్

మణి కుమార్
6సం॥, నవంబర్-30
నాగమణి-రవికుమార్
సత్తెనపల్లి-గుంటూరు

ఆహ్వానం

మీ చిన్నారులకు కూడా ఇలా పుట్టిన రోజు శుభాకాంక్షలు చెప్పాలని ఆశ పడుతున్నారా! అయితే ఆలస్యం ఎందుకండి! మీ బాబు- పాప పేరు , పుట్టిన తేదీ, నెల, సంవత్సరం, ఊరు , తల్లిదండ్రుల వివరాలు రాసి అన్నట్టు కలర్ ఫొటో జత చేయడం మరువకండి. అయితే మీ చిన్నారి ఫొటో వివరాలను 15 రోజుల ముందుగానే మాకు అందేవిధంగా పంపగలరు.

మా చిరునామా
హ్యాపీ బర్త్‌డే, ప్రజాశక్తి ప్లాట్ నెం. 21/1,
ఎం.హెచ్ భవన్
ఆజామాబాద్ ఇండస్ట్రియల్ ఏరియా, బాగ్‌లింగంపల్లి,
హైదరాబాద్-500 020
email-
venkateshcartoon@gmail.com

మనలో మాట

ఇంకా...!

"అబ్బాయి ఇంజనీరింగ్ చదివాడు"

"ఇంకా..."

"అమెరికాలో ఉద్యోగం"

"ఇంకా..."

"సంవత్సరానికి 40 లక్షల జీతం"

"ఇంకా..."

"ఆఫీసులో 'మంచి ఉద్యోగి' అన్న పేరుంది"

"ఇంకా..."

"సొంత ఊళ్లో లంకంత కొంప"

"ఇంకా..."

"పొలం కూడా వుంది"

"ఇంకా..."

"వాడి మీద ఆధారపడ్డవాళ్లెవరూ లేరు.
వున్న ఒక్కగానొక్క అక్కకు పెళ్లయిపోయింది"

"ఇంకా..."

"పిల్లాడి దగ్గర వుండాలన్న ఆలోచన లేదు.
వృద్ధాప్యంలో కూడా మేం ఇక్కడే వుంటాం"

"ఇంకా..."

"అబ్బాయి 5 అడుగుల 10 అంగుళాల పొడవుంటాడు"

"ఇంకా..."

"మావాడని కాదుగాని తెలుగు సిన్మా హీరోలందరికంటే అందగాడు"

"ఇంకా..."

"వాడికి దురలవాట్లేవీ లేవు"

"ఇంకా..."

"తమరు ఏమీ అనుకోకపోతే ఒక చిన్న ప్రశ్న.

ఇంకా నేను "ఎన్ని ఇంకా..."లకు సమాధానం చెప్పాలి?! అమెరికా అబ్బాయిలకు కూడా అమ్మాయిలు దొరకడం కష్టమైపోయిందంటే ఏమో అనుకున్నాను. పరిస్థితి ఇంతలా ఉందనుకోలేదు"

"మరే...?"

*

ఈ సంచికలో....

టపా	...	2
రుచి	...	3
కవిత్వమ్	...	4
ఎవరి గోల వారిదే	...	6
ఈ పేజ్	...	10
అట్టమీది కథ	...	14
కొత్తపుస్తకాలు	...	19
బాలనేస్తాలు	...	22
మాటల కోట	...	24

ఇంకా...

కథ 8
ఇంగువ

ప్రత్యేకం ... 12
తేట మాటల గురజాడ
ప్రజల భాషకు గురుజాడ



ఆరోగ్యం ... 18
ఎయిడ్స్
ఇప్పుడు ప్రాణాంతకం కానేకాదు

వికాసం ... 20
సొంత వైద్యం
కొంత మానుకుని...



'బాల భారతం' బావుంది

ఈ వారం కవర్‌స్టోరీ అలరించింది. 'ఇదీ బాలభారతం!' అంటూ శ్రీశ్రీ కవితతో మొదలైన ఈ వ్యాసం చాలా బాగుంది. వీరే ఈ లోకపు భాగ్య విధాతలు అని ఉటంకించారు. నవ సమాజ నిర్మాణానికి పునాదులు బాలలే. నేటి బాలలు, వారి సమస్యలు, ఆరోగ్యం, పౌష్టికాహారం, వైద్య సదుపాయం, వారి హక్కులను తెలియజేశారు. వివిధ దేశాల్లో బాలల స్థితిగతులు, జీవన ప్రమాణాలను చక్కగా వివరించారు. ఈ విషయంలో చైనా ముందంజలో ఉండడం హర్షించదగ్గ విషయం. తెలియని ఎన్నో విషయాలను వివరించారు.

నూతి నారాయణరావు, హైదరాబాద్.

వందనాలు

తేలికగా డబ్బు వస్తుందంటే ప్రజలు ఆలోచించడానికి, శ్రమపడ్డానికి ఇష్టపడరు. ప్రజలు ఆలోచించకుండా ఉండడమే పాలకులకు కావాల్సింది. అందుకే అత్యాశ కలిగించే ప్రచారం జరుగుతున్నా తనకేమీ పట్టనట్టు ప్రభుత్వం మిన్నకుండిపోయింది. 'డ్రైవరన్నా నమస్తే' కవిత నిజంగానే డ్రైవరుకు నమస్కారం పెట్టాలనిపించేలా ఉంది. అమ్మ కోపంలోనూ అనంతమైన ప్రేమ ఉంటుందని చక్కగా చెప్పారు. మానవ జీవితాలను 'హైకూలు' మూడు వరుసల్లో తళుక్కుమనిపించారు. కథకురాలు వనజ స్త్రీని అమ్మగా, చెల్లెలుగా, త్యాగమూర్తిగా సహజంగా చిత్రించారు. కుర్రాడు వెంకటేష్ రాజకీయంలో చేరి సమాజాన్ని మారుస్తాననడం మన వ్యవస్థలోని లోపాలను ఎత్తిచూపినట్లయింది. అందుకే 'ఓ వెంకటేష్ కథ' బాగుంది. పక్షవాతం వచ్చిన వ్యక్తి గతంలోలా పనులు చేయలేనని మానసికంగా కృంగిపోతాడు. అలా ఒకటికి రెండు సమస్యలు వస్తాయి. కృత్రిమ హస్తాలతో ఈ రెండు వ్యాధులను పోగొట్టడానికి అద్భుత పరిశోధన చేసిన డా॥వింజమూరి రమణ అభినందనీయులు. ప్రజల మూఢనమ్మకాలతో, వారి బలహీనతలను అడ్డుపెట్టుకుని డబ్బు సంపాదించడం సంఘ విద్రోహ విధానమేనని 'అంత్ర మహిమ' కథలో చెప్పిన తీరు బాగుంది.

ఇలిపి సూర్యనారాయణ, విజయవాడ.

ఉదాహరణలు కూడా!

'ఇదీ బాల భారతం' హృదయాన్ని స్పందింపజేసింది. 'ఈ పేజ్' ద్వారా హెడ్ ఫోన్ విశేషాలను అర్థం చేసుకున్నాం. 'వికాసం'లో మన బాడీ క్లాక్ వ్యాసాన్ని దంత వైద్యుణ్ణి కలవాల్సిన సమయం వంటి ఉదాహరణలతో ఇవ్వడం బాగుంది. 'తరువు తోడు' దృశ్యాలు గమ్మత్తుగా ఉన్నాయి. 'కవిత్వమ్' పేజీలోని కవితలన్నీ భావగర్భితంగా ఉన్నాయి. 'ఎవరి గోల వారిదే అంటూ ఎం. కోటేశ్వరరావు ఉదాహరించిన ఆదాము, అవ్వ, పాము...కు ఏ ఆధారాలూ లేవు. పురాణం సుబ్రహ్మణ్యశర్మ 'జెయింట్ వీల్' కథ చదివే అవకాశం కలిగించినందుకు సంతోషం. 'ఆరోగ్యం' పేజీలో మధుమేహం గురించి ఎన్నో విషయాలు అందించారు. 'మనలో మాట' వనభోజనపు ప్రాధాన్యత మరువలేనిది... మరపురానిది.

నేమాన సుభాష్‌చంద్రబోస్, శ్రీకాకుళం.

కఠిన చర్యలు

అట్టమీది కథ 'ఇదీ బాల భారతం' బాగుంది. నేటి బాలలే రేపటి పౌరులు అన్న నానుడిని నేటి చిన్నారులే రేపటి వీధి కూలీలుగా మార్చేస్తున్నారు. బాల కార్మికులను తయారు చేసే వారిమీద నిఘా పెట్టి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. కార్తీక మాసంలో వనభోజనాలు, పిక్నిక్‌లంటూ రోజంగా సరదాగా గడపడం మరువలేనిది. గడాఫీ గురించి 'ఇనుప రెక్కల డేగ చప్పుళ్లు' కవిత బాగుంది. 'సినిమా కబుర్ల'లో భూపేన్ హజారికా గురించి అనేక వివరాలు అందించినందుకు కృతజ్ఞతలు. ఈ మధ్య ఎవరిని చూసినా హెడ్‌ఫోన్లు తగిలించుకుని కనిపిస్తున్నారు. వీటి ద్వారా ఎటువంటి అనర్థాలు వస్తాయో 'ఈ పేజ్'లో సోదాహరణంగా వివరించారు. 'బాల నేస్తాలు'లో వడ్రంగి పిట్ట, పప్పెట్లు తయారు చేయడం బాగున్నాయి. చివరి పేజీలో చెట్లలో కారు, బైకు, గుళ్లు ఉండడం ఆశ్చర్యంగా ఉంది.

అనుపోజు సంతోషినాగరాజు, విజయనగరం.

ఆంతర్యం

'మనలో మాటలో వనభోజనం వెనుకున్న ఆంతర్యాన్ని చెప్పారు. నవంబర్ 14 బాలల దినోత్సవం సందర్భంగా ఇచ్చిన అట్టమీది కథ 'ఇదీ బాల భారతం' వ్యాసం బావుంది. పిల్లల బాగోగులు ప్రభుత్వానికి పట్టడం లేదు. అదే రోజు మధుమేహ దినోత్సవం రావడం యాదృచ్ఛికమే. ఈ వ్యాధి పెద్దలను వేధిస్తోంది. భూపెన్ ప్రపంచాన్ని చూసిన సంగీత సామ్రాట్. చివరి పేజీ కథలో కుందేలు తెలివి బాగుంది. తరువుల గూళ్లు ఇందిరమ్మ ఇళ్లకంటే చాలా మెరుగ్గా ఉన్నాయి.

వాస్తు రామచంద్ర, నెల్లూరు.

చక్కని వ్యాసం

'సినిమా కబుర్ల' ద్వారా గాన బ్రహ్మ భూపేన్ మధుర జ్ఞాపకాలు అలరించాయి. నేటి బాలలే రేపటి పౌరులన్నారు. కానీ పరిశ్రమల్లో, గనుల్లో పనిచేసే పిల్లలను చూసినప్పుడు ఈ వాక్యాన్ని 'నేటి బాలకార్మికులే రేపటి పౌరులు' అనాలేమో! పలకా బలపం పట్టవలసిన చేతులు పనిముట్లని పట్టుకోవడం బాధపడాల్సిన విషయం. బాలలకు కొన్ని ప్రత్యేకమైన హక్కులున్నా, పిల్లలు వాటిని పొందలేకపోతున్నారు. మిగతా అన్ని దేశాల్లోకంటే మన దేశంలోనే వీరి పరిస్థితి ఇంత అధ్వానంగా ఉందా అనిపిస్తుంది. నేటి యువతకు హెడ్‌ఫోన్లు తగిలించుకోవడం ఫ్యాషన్. అవి లేకుండా అడుగు



బయటపెట్టడం లేదు. 'ఈ పేజ్'లో హెడ్‌ఫోన్లు ఎక్కువగా వాడడం వల్ల కలిగే నష్టాలను చక్కగా వివరించారు.

యాదగిరి, కొత్తగూడెం.

ఎన్నో విషయాలు...

మన శరీరం ఒక విధమైన పనితీరుకు అలవాటు పడుతుంది. ఈ సమయానికి ఇది చేయాలి, ఈ సమయంలో నిద్ర పోవాలి అని ప్రతి పనికీ కొన్ని నిర్దిష్ట సమయాలకు అలవాటుపడి ఉంటుంది. అయితే ఆ అలవాట్లు మన ఆరోగ్యానికి మేలు చేసేవిగా ఉండాలని ఈ వారం 'వికాసం' మన బాడీ క్లాక్ ద్వారా తెలియజేశారు. ఎన్నో తెలియని విషయాలను తెలియజేసిన శర్మకు కృతజ్ఞతలు.

ఎస్.రామారావు, శ్రీకాకుళం.

సరదా... సరదాగా...

ఈ వారం 'పాత కథ' లో పురాణం సుబ్రహ్మణ్య శర్మ 'జెయింట్ వీల్' చదువుతుంటే హాయిగా అనిపించింది. ఎగ్జిబిషన్‌లో సుబ్బులు, సూర్యం సంభాషణలు సరదాగా నవ్వుకునేలా ఉన్నాయి. ఇటువంటి హాస్య కథలు మరికొన్ని ప్రచురించగలరని మనవి. నేడు ఎంతోమందిని బాధపెడుతున్న, భయపెడుతున్న సమస్య మధుమేహం. ఈ వ్యాధిని ఎలా నిర్ధారిస్తారో, వాటి లక్షణాలేంటో, ఏ కారణంగా వస్తుందో చక్కగా వివరించారు. ఈ వ్యాధిని ఎలా నివారించవచ్చో తెలియజేసిన డా॥కె. శివబాబుకి ధన్యవాదాలు.

సూర్యారావు, ఖమ్మం.



ఉసిరికాయల పచ్చడి



తొనల పచ్చడి



తొక్కు పచ్చడి



రోటి పచ్చడి



కూర

ఉసిరికాయల పచ్చడి

కావలసిన పదార్థాలు

ఉసిరికాయలు - కిలో
ఉప్పు - పావు కిలో
కారం - పావు కిలో
చింతపండు - పావు కిలో
నిమ్మకాయలు - 6
ఆవపిండి -50 గ్రా
మెంతి పిండి - 50 గ్రా
నూనె - అర కిలో
పసుపు - 1 టేబుల్ స్పూను
వెల్లుల్లి - 50 గ్రా

తయారు చేసే విధానం

ఉసిరికాయల్ని నూనెలో సన్న సెగమీద వేయించాలి. కాయల్ని తీసి చల్లార్చాలి. చింతపండు ఉడకబెట్టి గుజ్జు తీసుకోవాలి. వేయించిన కాయల్లో కారం, ఉప్పు, పసుపు, వెల్లుల్లి రెబ్బలు, చింతపండు గుజ్జు, మెంతి పిండి, ఆవపిండి, నిమ్మరసం కలిపి తాలింపు పెట్టుకోవాలి.

తొనల పచ్చడి

కావలసిన పదార్థాలు

ఉసిరికాయలు - కిలో
ఉప్పు - పావు కిలో
కారం - పావు కిలో
నిమ్మకాయలు - 10
ఆవపిండి -50 గ్రా
మెంతిపిండి - 50 గ్రా
నూనె - అర కిలో
పసుపు - 1 టేబుల్ స్పూను
వెల్లుల్లి - 50 గ్రా

తయారు చేసే విధానం

ఉసిరికాయల్ని కడిగి తడి లేకుండా తుడిచి కాయల అరలమీద గాట్లు పెట్టుకోవాలి. వాటిని నూనెలో సన్న సెగమీద వేయించాలి. కాయల్ని చల్లార్చి తొనలు వలిచి పక్కన పెట్టుకోవాలి. ఈ తొనలకి కారం, ఉప్పు, పసుపు, వెల్లుల్లి రెబ్బలు, నిమ్మరసం, మెంతి పిండి, ఆవపిండి కలిపి తాలింపు పెట్టుకోవాలి.

తొక్కు పచ్చడి

తయారు చేసే విధానం

ఉసిరికాయలు - కిలో
పసుపు - టేబుల్ స్పూన్
ఉప్పు - పావు కిలో
కారం - పావు కిలో
వెల్లుల్లి - 50 గ్రా

తయారు చేసే విధానం

ఉసిరికాయలు శుభ్రం చేసి తడి లేకుండా తుడవాలి. గింజలు తీసి కచ్చాపచ్చాగా తొక్కి ఉప్పు, పసుపు కలిపి పెట్టుకోవాలి. మూడు రోజుల తర్వాత మెత్తగా రుబ్బుకుని కారం, వెల్లుల్లి రెబ్బలు కలుపుకోవాలి (కారం కలుపుకోకుండా కూడా చేసుకోవచ్చు. పచ్చిమిర్చి/ఎండుమిర్చి వేపుకుని చింతకాయ పచ్చడిలా నూరుకోవచ్చు). ఎప్పుడు కావాలంటే అప్పుడు ఇంగువ, వెల్లుల్లి, కరివేపాకు, తాలింపు గింజలతో పోపు పెట్టుకోవాలి. ఇది వేడి వేడి అన్నంలోకి చాలా బావుంటుంది.

రోటి పచ్చడి

కావలసిన పదార్థాలు

ఉసిరికాయలు - 10
వంకాయలు - 2
టమాటాలు - పావుకిలో
పచ్చిమిర్చి - 100 గ్రా
జీలకర్ర - 1 టేబుల్ స్పూన్
వెల్లుల్లి - 4 రెబ్బలు
కరివేపాకు - 2 రెబ్బలు
కొత్తిమీర - చిన్న కట్ట
ఉప్పు - సరిపడా
నూనె - తగినంత
తాలింపు గింజలు - 1 టేబుల్ స్పూన్

తయారు చేసే విధానం

ఉసిరికాయలు వేయించి చల్లారాక గింజలు తీసి పక్కన పెట్టుకోవాలి. వంకాయ, టమాటా ముక్కలు, పచ్చిమిర్చి వేయించాలి. వేయించిన ఉసిరి, టమాటా, వంకాయ ముక్కలకు జీలకర్ర, వెల్లుల్లి, ఉప్పు చేర్చి మిక్సీ వేసుకోవాలి. దీన్ని తాలింపు గింజలతో పోపు పెట్టుకోవాలి.

కూర

కావలసిన పదార్థాలు

పెద్ద ఉసిరికాయలు - 10
టమాటాలు - 4
అల్లం వెల్లుల్లి పేస్ట్ - 2 టీ స్పూన్లు
ఉప్పు, కారం, పసుపు - తగినంత
కరివేపాకు - 2 రెబ్బలు
ధనియాల పొడి - 1 టీ స్పూన్
పంచదార - 2 టీ స్పూన్
జీలకర్ర, ఆవాలు - 1 టీ స్పూన్
మెంతులు - పావు టీ స్పూన్
ఇంగువ - చిటికెడు
నూనె - తాలింపుకు

తయారు చేసే విధానం

ఉసిరి, టమాటా ముక్కలు తరిగి పెట్టుకోవాలి. ఒక గిన్నెలో రెండు కప్పుల నీళ్లు, ఉప్పు, పంచదార వేసి మరిగించాలి. అందులోనే ఉసిరి ముక్కలు వేసి ఐదు నిమిషాలు ఉడికించాలి. నీరు వడకట్టి పక్కన పెట్టుకోవాలి. రెండు టేబుల్ స్పూన్ల నూనె వేడి చేసి జీలకర్ర, ఆవాలు, మెంతులు, కరివేపాకు, పసుపు, అల్లం వెల్లుల్లిపేస్ట్ తో తాలింపు పెట్టాలి. అందులోనే ఇంగువ, కారం, ధనియాల పొడి, ఉప్పు, టమాటా ముక్కలు వేసి పది నిమిషాలు ఉడికించాలి. తర్వాత ఉడికిన ఉసిరి ముక్కలు వేసి కలిపి దింపేయాలి.

- ఓ. అనూష

నానీలు

ప్రకృతిని చెరబట్టారు
ధనవంతులు
పచ్చని పొలం
రొయ్య మడుగై రోదిస్తోంది

రైతుల ఆకలి బాధలు
[illegible]
[illegible]
[illegible]

[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]

రంగులన్నీ కలిస్తే
ఇంద్రధనస్సు ఆకాశంలో

నడక పాదాలు కలిస్తే
హృదయంలో ఆరోగ్యం

రైతు పంటకు
నీళ్లు లేవు
'మందు' మాత్రం
వీధుల్లో ప్రవహిస్తోంది

అమ్మ బొమ్మ
గోడమీద దృశ్యం
అమ్మ మాత్రం
అనాథ శరణాలయంలో

పుట్టుక నిజం
చావు నిజం
నిజంగా బతకడం మాత్రం
అబద్ధం

-నల్లా నరసింహమూర్తి

తిరిగి చివురించిన చిరునవ్వు

అతడు నవ్వడమనుకున్నారు
ఎరిగిన వాళ్లు వాని ముఖంలో
వెన్నెల్లు చూసి ఎన్నాళ్లైందో
మంచు కమ్మిన నిశిరాత్రుళ్లు
చలి నెగళ్లు పక్కలో దాపుకుని
కాళ్లు కడుపులో దాచుకుని
గుడిసె గడియ పెట్టకుండా
కలత నిద్రలో పొర్లాడి తండ్లాడి
చెరిగి చెల్లా చెదురైన
స్వప్నాలెన్నో...

ఇంకి పోయిన నూతిలా కళ్లు
నైరాశ్యం గూడులో గుండెకాయ
ఆకురాలిన అడవిలా దేహం
సర్వస్వం కోల్పోయి
కాళ్లలో సత్తువ నింపుకుని
అతడు ఇక నడవడనుకున్నారు
గతేడాది వర్షరుతువులో
పిడుగుపాటుతో జడుసుకుని
అసువులు బాసిన గొర్రెమంద
డెంగీ జ్వరం బారినపడి
కాలం చేసిన కన్నకొడుకు
రెండో కాన్పులో సంధిరోగం
తిరగబడి దాటుకున్న ఇల్లాలు
మిగిలిన ఒకే ఒక చిన్ని
కూతురుతో
భారంగా భూమ్మీద నూకల్తో
దినాలు నెట్టుకొస్తున్న అతడు
మనుగడ
సాగించలేడనుకున్నారు
ఏదో ఒక ప్రభాత సమయాన
అతడు మందిలో మళ్లీ కలవడా?
మోడువారిన అతని జీవన
క్షేత్రంలో
తిరిగి చిరునవ్వులు
చిగురించవా?
అప్పులు తడిచి మోపెడై
ఒక వైపు పడగవిప్పిన దూదిపూల
తెల్లవాగు
నీటి ఆకలితో నెర్రెలు బాసిన
వరిపొలం
పైర మబ్బుల్లో పురుగు బారినపడి
గింజ గట్టిపడని కందిచేను
పిట్టలు మేసి పోగ మిగిలిన
గంపెడు పరిగె జొన్నల్తో
మేత కరువై నాగలి బరువైన
కాడెద్దులు
దుక్కి దున్ని నాటుకు పొలం
సిద్ధం చేసేనా?
ఏ దమ్మిడీకో మిగిలిన చెక్క
అమ్మేసి
అతడు వలస కూలీగా
మారాల్సిందేనా?

ఒకేజాతి పక్షులు
ఒకే నీడన జమైనట్టు
ఒక్కొక్క వలసకూలీ
ఒక్కటై యూనియన్‌గా
తయారైండ్రు

కూడు కోసం గూడు కోసం
కూడబలుక్కుని నినాదమైండ్రు
అలుపెరగని పోరుబాటలో
ఆందోళనకి మారుపేరైండ్రు
హక్కుల సాధనలో రాటుదేలి
అందరికన్నా ముందు నడిసిండ్రు

అతడి ముఖంలో తిరిగి
చిరునవ్వులు విరబూసినై
పరిమళాలు వెదజల్లినై...

కవిత్వం

విలువైన పనిముట్టు



అవే నేల చూపులు...
కళ్లలో కాంతి శూన్యం
తలలో నిశ్శేష్ట ఆవరించింది
చేతులు చల్లబడి డీలా పడ్డాయి

ఇంకా ఏమీ ఆశించనంతగా
ఆ మనిషి తయారైండు
సహనం ఆత్మన్యూనతగా
రూపాంతరం చెందింది
శాంతి ఇప్పుడిక అతని
స్వభావం కాదు
విలువైన పనిముట్టు

అతనికి సరైన కౌన్సిలింగ్ అవసరం
అతణ్ణి పనిముట్టుగా మార్చే ప్రక్రియ
రూపు దిద్దుకుంటుంది
శిల్పి చేతిలో శిలలా
కొత్త పనిషిగా తీర్చిదిద్దాలి

తప్పకుండా అతణ్ణి
నిరాశా నిస్పృహల సొరంగం నుంచి
బయటకు లాక్కురావాలి
ఆత్మహత్య అనే క్షణికావేశ
అంధకార బంధురం నుంచి తప్పించాలి
బానిసత్వం భావాల ముళ్ల కంచె
తొలగించి కుప్పేసి కాల్చెయ్యాలి
కొలిమిలో సమ్మెట పోటుదిన్న
నాగలి కర్రులా పదును పెట్టాలి

ఇప్పుడు అతనే ఒక
నవ చేతన ఉద్యమం
బాలభానుడు అతని
ముఖమండలమైండు...

- డా॥దామెర రాములు

SPEAK ENGLISH FLUENTLY

6 లక్షలమందికి పైగా నేర్చుకున్న కోర్సు.

తెలుగు తెలిస్తే చాలు...
ఎవరయినా ఇంగ్లీష్ నేర్చుకోవచ్చు

రోజుకు ఒక గంట చాలు...
సులభ సూత్రాలతో ఇంగ్లీష్ నేర్చుకోండి

K.V.R. B.Com.,B.L., (Director)

అనేక సంవత్సరాల కృషితో, విద్యార్థుల సమస్యలను దృష్టిలో పెట్టుకొని, ఈ సులభ సూత్రాలను తయారుచేశాం. ఇంగ్లీష్ నేర్చుకోవటం సులభంగా మార్చేశాం. మీకు తెలుగు తెలిస్తే చాలు... మీరు ఇంట్లో ఉంటూనే చాలా సులభంగా ఇంగ్లీష్ నేర్చుకోవచ్చు.

స్పోకెన్ ఇంగ్లీష్‌లో శిక్షణ నిర్వహిస్తున్న కె.వి.ఆర్.

కూపన్ పంపండి లేదా SMS పంపండి.

CHENNAI: 0-97890 99589

పై సెల్‌ఫోన్ నెంబరుకు మీ పూర్తి పేరు, ఇంటి నెం. ఊరిపేరు, ఫోన్ నెం., పిన్‌కోడ్‌లతో సహా వివరంగా మీ అడ్రసును SMS చేయండి. మా సెల్‌ఫోన్ 24 గంటలూ కంప్యూటర్‌కు లింక్ చేయబడి ఉంటుంది. మీ అడ్రసు ఆటోమేటిక్‌గా కంప్యూటర్ రిసీవ్ చేసుకుంటుందని తెలుసుకోగలరు. కోర్సు ఫీజు రూ.1000/-లు. ఇది 5 నెలల కోర్సు, రోజూ ఒక గంట చదివితే చాలు. ఈ కోర్సులో 10 పుస్తకాలు, 1 CD ఉంటాయి. మీకు ఏమయినా సందేహాలు ఉంటే, లెటరు వ్రాసి తెలుసుకోవచ్చు. 10 రోజులలో పోస్ట్‌మేన్ కోర్సు ప్యాకెట్ తీసుకొని వస్తాడు. అప్పుడు పోస్ట్‌మేన్‌కు రూ.1000/-లు చెల్లించి కోర్సు మెటీరియల్ పొందవచ్చును. SMS పంపడానికి అవకాశం లేనివారు ఈ ప్రకటనలో ఉన్న కూపన్‌ను పూర్తిచేసి పంపండి.

ఈ కూపన్ పూర్తి చేసి వెంటనే పంపండి.

H.O.CHENNAI

KVR INSTITUTE TM

AWARD WINNER

New No.26, Chari Street, T.Nagar, Chennai - 17.

నాకు కె.వి.ఆర్. ఇంగ్లీష్ కోర్సు వి.పి.పి.లో పంపండి. పోస్ట్‌మేన్‌కు రూ.1000/-లు చెల్లించి పాకెట్ తీసుకుంటాము.

Name: ....

Address: ....

.... Pin Code: ☐☐☐☐☐☐

ప్రత్యక్ష శిక్షణ కేంద్రాలు: ● **SURYAPET:** Vinayaka Degree College, Beside Canara Bank. **Cell:** 93913 68484, 92469 65030. ● **KHAMMAM:** Beside:Kaveri Restaurant, WyraRoad, **Cell:** 94409 11478. ● **CHIRALA:** D.No.13/11/10, Polimera Road, M.M.R.Complex, **Cell:** 98488 35625. ● **TANUKU:** D.No.27-8-11, Jeediguntavari Street, **Cell:**9392210039. ● **PALAKOL:** Beside: Chaitanya Hospital, Near:Telephone Exchange. **Ph:**228800, **Cell:**9247463900. ● **CHITTOOR:** M.B.R.Complex,D.I.Road, **Ph:**232502. **Cell:**98852 81530, 9052180134. ● **ADONI:** D.No.21-121, 1st Road, S.K.D. Colony, Near: Montessori School, **Cell:**93916 44633, 98855 12384. ● **KURNOOL:** D.No. 62/2, Fort, Near : Central Library, **Cell:**93915 49930. ● **DHONE:** Opp: Raja Theatre, Kothapeta, **Cell:**93904 95239 ,99480 32431 ● **TADIPATRI:** Vaddi Variety Hall, Shop No.26, Upstairs, C.B.Road, **Cell:**93473 53709,92900 91456.

ప్రత్యక్షశిక్షణా కేంద్రం ప్రారంభించాలనుకొనే వారు 93466 54210 నెంబర్‌కి ఫోన్ చేసి సంప్రదించండి.

ఒబామా ఓ గురువింద గింజ



గురువింద గింజ తన కింది కారు నలుపును మరిచిపోయి ఎదుటివారి రంగు గురించి ఎద్దేవా చేస్తుందన్నట్లుగా అమెరికా అధ్యక్షుడు బరాక్ ఒబామా గారి యవారం ఉంది. ఈ నెల 17న కాన్‌బెర్రాలోని ఆస్ట్రేలియా పార్లమెంట్‌ను ఉద్దేశించి ఆ పెద్దమనిషి ఉపన్యాసం చేశాడు. అసలే అతిథి, చేస్తున్నది ధర్మోపన్యాసం, మంచి చెడ్డలను ప్రశ్నించటం సంస్కారం కాదు కనుక ఎవరూ ప్రశ్నించరనే ధైర్యంతో ఒబామా రెచ్చిపోయి మాట్లాడాడు. మనకు చెవుల్లో పూలు పెడుతున్నాడంటూ ఎంపీలందరూ చెవులు కొరుక్కొని ఉంటారు. ఇంతకూ ఏం చెప్పి ఉంటారనుకున్నారు. 'ఎలాంటి ఆంక్షలు లేని స్వేచ్ఛా జీవులు మాత్రమే ఆర్థికాభివృద్ధిని సాధించగలరు. ఈ కారణంగానే ఫాసిజం, కమ్యూనిజం విఫలం చెందాయి. అంతిమంగా అధికారం, చట్టబద్ధతకు ప్రజల వాంఛ ముఖ్యవనరనే అంశాన్ని వారు విస్మరించారు. స్వేచ్ఛ లేని సంపద ఉండటం కూడా ఒకరకమైన దారిద్ర్యమే'... ఇదీ ఒబామా ఉపన్యాస జోరు. ఇంట్లో ఈగల మోత బయట పల్లకీల మోత అంటే ఇదే కదా. తన బడ్జెట్‌లో కోతల గురించి 'స్వేచ్ఛా జీవులు' ఎందుకు మల్లగుల్లాలు పడుతున్నదీ, వాల్‌స్ట్రీట్ ముట్టడి వంటి ఉద్యమాలు ఎందుకు తలెత్తిందీ, ఇంకా ఆర్థిక సంక్షోభం ఎందుకు కొనసాగుతున్నదీ, కమ్యూనిస్టు చైనా నుంచి వస్తు దిగుమతులు లేకపోతే తమకు రోజు గడవని స్థితి గురించి, తమ దేశంలో అసమానతలు నానాటికీ ఎందుకు ఎక్కువ అవుతున్నాయో చెప్పి ఉంటే అసలు రంగు బయటపడి ఉండేది. అయినా ఉపన్యాస స్క్రిప్టు, డైరెక్షన్ ప్రకారమే కదా అలాంటి పెద్దలు ఉపన్యాసాలు చేసేది. నిజాలు రాసినవాడి ఉద్యోగం ఉంటుందా?

రైళ్లపై ఐరోపా విమానాల కడుపు మంట !

ఎవరికైనా పక్కింటి వారి పట్ల కడుపు మంట ఉంటుంది గాని రైళ్ళ, బస్సులు, విమానాలపై ఉండటమేమిటి? విమానాల్లో ప్రయాణించే 'పేద' వారికి రాయితీలివ్వాలని కింగ్ ఫిషర్ విజయ్‌మాల్యాగారు చెప్పటంలా. ఐరోపా యూనియన్ వేగంగా ప్రయాణించే రైళ్ల కోసం మార్గాలు నిర్మించటం, పర్యావరణాన్ని నాశనం చెయ్యటం దండగమారి పనులు కాకపోతే, ఎంచక్కా ఆకాశంలో ఎగిరే విమానాలు ఉండగా అని విమానయాన సంస్థలు మండిపడుతున్నాయి. ప్రజల సొమ్ముతో నిర్మించే విమానాశ్రయాలను ఉపయోగించుకొనే విమాన కంపెనీలు రైళ్లకు స్టేషన్ల నిర్మాణానికి పెద్ద మొత్తంలో ప్రజల సొమ్ము ఎందుకు ఖర్చు చేయాలని ప్రశ్నిస్తున్నాయి. విమాన కంపెనీల వద్ద డబ్బు తీసుకున్న ఇటలీకి చెందిన కొందరు ఎంపీలు విమాన, ట్రక్కులు తిరగటానికి ఎలాంటి సరిహద్దు సమస్యలు ఉండవుగాని రైళ్లకు చాలా సమస్యలొస్తాయని, అయినా కొత్తగా రైళ్లకు ఎందుకు మద్దతు ఇవ్వాలని బల్లగుద్ది మరీ ఐరోపా పార్లమెంట్‌లో వాదిస్తున్నారు. రైళ్ళకు 318 బిలియన్ యూరోలు ఖర్చు చేస్తే విమానాలకు 1.34 బిలియన్లు మాత్రమేనా అని ఆకంపెనీలు ప్రశ్నిస్తున్నాయి. ఆర్థిక సంక్షోభం ముందునుంచే అమెరికా, ఐరోపాలో విమానయాన సంస్థలు నష్టాల పాలౌతున్నాయి.

ఇప్పుడు ఆర్థిక సంక్షోభం కారణంగా జనం విమానాల బదులు చౌకగా ఉండే రైళ్లు కోరుతున్నారు. చౌక విమాన కంపెనీల యజమానుల ప్రలోభాలకు లొంగిన మన రైల్వే మంత్రులు, ఉన్నతాధికారులు అవసరమైన మేరకు రైళ్లు వేయకుండా ఊరూరికి విమానాశ్రయాల గురించి మాట్లాడుతున్న విషయం తెలిసిందే. రైళ్లలో ఉన్నత తరగతుల ఛార్జీలు విమాన చార్జీలకు దగ్గరగా ఉండేస్థాయికి పెంచటం కూడా జనాన్ని విమానాలెక్కించేందుకే.

మీడియాకు పచ్చ కామెర్లు !!

ఆశ్చర్యంగా ఉంది కదూ ! నిజమే. ఈ రోజు మన రాష్ట్రంలో జరుగుతున్న అవినీతి, అక్రమాల విచారణ వార్తలన్నింటినీ అన్ని పత్రికలు ఒక దగ్గర చేర్చి చదివితే, అన్ని ఛానళ్లను చూస్తే ఒకదానికొకటి పొంతన ఉండటం లేదు. ఎవరి ప్రయోజనాలకు అనుగుణంగా వారు రాసుకుంటున్నారని ఈ పాటికే జనానికి అర్థమైంది. ప్రపంచంలో వాతావరణ, పర్యావరణ మార్పుల గురించి కూడా విలేకర్లు రాసిన అంశాలేవీ ఒకే విధంగా ఉండటం లేదట. అవినీతి విచారణ వేరు వాతావరణం, పర్యావరణం అనేది సైన్సు కదా అందరికీ ఒకటే కదా మరి భిన్నంగా ఎందుకు రాస్తున్నారన్నదే ప్రశ్న. ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయానికి చెందిన జర్నలిజం విభాగానికి కూడా ఇదే అనుమానం తలెత్తింది. అమెరికా, బ్రిటన్, చైనా, ఫ్రాన్స్, బ్రెజిల్, భారత్‌కు చెందిన పత్రికల్లో వచ్చిన మూడువేల వార్తలను విశ్లేషించారు. వారు కనుగొన్న విషయాలు చూస్తే నిజంగా పిచ్చెక్కేట్లుంది. వాతావరణ వార్తల్లో కూడా రాజకీయాలు, పెట్టుబడిదారుల ప్రయోజనాలు దాగున్నాయని తేలింది. అసలు సమాచారమే పెద్ద కుంభకోణమని 2009 కోపెన్ హేగన్ వాతావరణ సభ సందర్భంగా వెల్లడైన విషయం తెలిసిందే. దానిని ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయ విశ్లేషణ కూడా నిర్ధారించింది. వాతావరణ మార్పుల గురించి చిలవలు పలవలుగా పత్రికలు రాయటంతో ఇప్పుడు బ్రిటన్ వాసులు అసలా వార్తలంటేనే మండిపడుతున్నారట. అన్నింటా నకిలీలు ఉన్నపుడు శాస్త్రవేత్తలు మాత్రం ఎలా ఉంటారు? స్వైన్ ఫ్లూ గురించి జనాన్ని భయపెట్టి ఔషధ కంపెనీలు ఎలా సొమ్ము చేసుకున్నాయో తెలిసిందే. ప్రపంచ ఆరోగ్య సంస్థలోని వారే ఈ కుంభకోణానికి పాల్పడిన విషయం తెలిసిందే.

- ఎం. కోటేశ్వరరావు

మీ ఇంట్లోనే పవర్‌ఫుల్ స్పోకెన్ ఇంగ్లీష్ టీచర్

ఇంగ్లీష్ కోర్స్ రూ.600/- లకే

లేటెస్ట్ టెక్నాలజీ సహాయంతో



మొత్తం మూడు డివిజన్ల ప్రత్యేక ఇంగ్లీష్ కోర్స్

డివిజన్-1
డివిజన్-2
డివిజన్-3
+ అడిషనల్ బుక్స్, ఒక డైరీ, ఒక ఆడియో సి.డి. మరియు కోర్స్‌కు ఉపయోగపడే 4 ఇన్ 1 గిఫ్ట్ బుక్స్ (పాకెట్ సైజులో)
ఇవన్నీ రూ.600/-లు

డివిజన్-1 Basic నుంచి ఇంగ్లీష్ చదవటం, రాయటం, నేర్పుతూ, ప్రతి ఒక్కరికీ కావలసిన స్థాయిలో స్టాండర్డ్ ఇంగ్లీష్ నేర్పబడుతుంది.

డివిజన్-2 తప్పులు లేకుండా ఇంగ్లీషు రాయుటకు కావలసిన ఆంగ్ల వ్యాకరణం పరిపూర్ణంగా సులభ సూత్రాలతో చాలా ఈజీగా నేర్పబడుతుంది.

డివిజన్-3 ఎంతో సులభంగా, ఏ సందర్భంలోనైనా తడబడకుండా, తప్పులు లేకుండా, మంచి నీళ్ళు త్రాగుతున్నట్లుగా మంచి ఇంగ్లీషు మాట్లాడటం నేర్పబడుతుంది.

పూర్తి డబ్బు వాపస్ మనస్ఫూర్తిగా మీకీ కోర్సు నచ్చలేదని అనిపిస్తే, కోర్సు పుస్తకాలు 15 రోజుల్లోపల మాకు తిప్పి పంపండి. మీ డబ్బుని (కేవలం పోస్టు ఖర్చులు మాత్రం మినహాయించి) మీకు ఎమ్.ఓ.చేస్తాం. గిఫ్ట్ పుస్తకాల సైజు 9 cm X 11 cm లోనూ, కోర్స్ మెటీరియల్ సైజు 18cm x 24cm లోనూ ఉంటాయి. డైరీ సైజు 12 cm X 17.5 cm లోనూ (ఆఫ్‌సెట్ మల్టీకలర్ కవర్‌తో) ఉంటాయి. విద్యార్థుల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రతీ సంవత్సరానికి క్రొత్త డైరీగా ఉపయోగించుకునే విధంగా ప్రత్యేకంగా రూపొందించబడిన డైరీ.

కొత్త సంవత్సర కానుక



కూపన్ పంపండి లేదా SMS పంపండి.

Phone: 0-99405 70931

పై సెల్‌ఫోన్ నెంబరుకు మీ పేరు, ఇంటి నెం. ఊరిపేరు, పిన్‌కోడ్, ఫోన్ నెం.లతో సహా వివరంగా మీ అడ్రసును SMS చేయండి. పై ఫోన్ నెంబరు 24 గంటలూ కంప్యూటర్‌కు కనెక్ట్ చేయబడి ఉంటుంది. మీరు పంపే ఎస్.ఎమ్.ఎస్. అడ్రసు ఫోన్ నుండి కంప్యూటర్‌కు వెళ్తుంది. మీ అడ్రసు ప్రకారం మేము కోర్సు మెటీరియల్ పంపుతాము. SMS పంపడానికి అవకాశం లేనివారు ఈ ప్రకటనలో ఉన్న కూపన్‌ను పూర్తిచేసి పంపండి.

STUDENTS' ENGLISH INSTITUTE

Post Bag No. 8569,
No. 17/A, Chari Street, T. Nagar, Chennai - 600 017.

నాకు కోర్సు మెటీరియల్ పంపండి. పోస్ట్‌మేన్‌కి మొత్తం రూ.600/-లు చెల్లించి ప్యాకెట్‌ని తీసుకుంటానని హామీ ఇస్తున్నాను.

Name: ....

Address: ....

....

....

....

.... Pincode

కొన్ని లక్షలాదిమంది విద్యార్థులచేత పూర్తిగా అంగీకరించబడిన అద్భుతమయిన కోర్స్.

పాత కథ

ఇంగువ

- పెద్దిభొట్ల సుబ్బరామయ్య

రిక్షా దిగుతూ ఉండగా ఎదురొచ్చాడు రాముడు.

ఆందోళనగా "ఎట్లా ఉందిరా నాన్నకు" అని అడిగాను. వాడు నా చేతిలోని సంచీ అందుకుంటూ నాతోపాటే లోపలికి నడుస్తూ "అట్లాగే ఉంది. ఏమీ మార్పు లేదు" అన్నాడు.

"అట్లాగే అంటే అసలు డాక్టరు ఏమంటాడు"

"ఏమంటాడు. మహా అయితే వారం రోజులన్నాడు. ఆ మాట చెప్పి కూడా నాలుగు రోజులయింది. అయిన వాళ్లందరికీ కబురు

పెట్టమన్నాడు. ఈ లోపల వచ్చే తెలివీ, పొయ్యే తెలివీ. కాస్సేపు కళ్లు తెరిచి చూసి ఏదో అంటాడు. అదేమిటో వినిపించి చావదు. అదేమిటో మనం అర్థం చేసుకునే లోపల మళ్లీ మగతలోకి వెళ్లిపోతాడు"

"కానివ్వు... మన చేతుల్లో ఏముంది గనక" అంటూ ముందు గదిలోకి వెళ్లాను.

రాముడి భార్య చెంబుతో నీళ్లు తెచ్చిపెట్టి 'కాళ్లు కడుక్కోండి' అన్నది.

నేను లేచి సంచిలో నుంచి టవలు తీసుకుని పంచ చివరికి వచ్చి కాళ్లు కడుక్కుని తుడుచుకుని వెళ్లేసరికి చల్లని శుభ్రమైన నీళ్లున్నాయి టీపాయి మీద. గటగట తాగితే ప్రాణం లేచి వచ్చింది.

"ఊ! అయితే రోజుల్లోకి వచ్చిందన్నమాట...!" అన్నాను.

"అంతే... అంతే..." అన్నాడు రాముడు దిగులుగా.

"నువ్వు ధైర్యంగా ఉండు. మన చేతుల్లో ఏమున్నది గనక" అన్నాను మళ్లీ నేను. ఇంతలో "తాతగారు కళ్లు తెరిచి చూస్తున్నారు" అంటూ వెళ్లిందొక అమ్మాయి.

రాముడూ, వాడి వెంట నేనూ హడావిడిగా లోపలికి వెళ్లాము. కుడివైపు గది చిన్నదే. కిటికీ పక్కన నవ్వారు మంచం. మంచంలో రాజశేఖరం. బాగా చిక్కిపోయి ఎముకల గూడులాగా అయిపోయాడు. గడ్డం మాసి ఉంది. ఇప్పుడు మాత్రం వెల్లకిలా పడుకుని కళ్లు పెద్దవి చేసి పైకి చూస్తున్నాడు.

రాముడు వెళ్లి పక్కనే కూర్చుని "నాన్నా మాడు ఎవరొచ్చారో" అన్నాడు పెద్దగా. రాజశేఖరం ముఖం తిప్పి చూశాడు. కొన్ని క్షణాలు నిశ్చలంగా చూసిన తర్వాత కళ్లలో మెరుపు వచ్చింది. ఏదో అన్నాడు కానీ వినిపించలేదు. నా కళ్లు చెమర్చాయి. బాగా దగ్గరగా వెళ్లి చెయ్యి వేసి నిలబడ్డాను.

రాజశేఖరం చెయ్యి కొంచెం పైకెత్తి 'కూర్చో' అని కాబోలు అన్నాడు. నేను పక్కనే కూర్చున్నాను.

అంతలో అతనికి దగ్గు తెర వచ్చింది. కొద్ది క్షణాలు దగ్గుతో ఉక్కిరిబిక్కిరి అయినాడు. తర్వాత తేరుకుని నన్ను దగ్గరికి రమ్మని మళ్లీ సైగ చేశాడు. నేను అతని గుండెల మీద వంగి కూర్చున్నాను. అతి ప్రయత్నం మీద నోరు తెరిచి ఏదో అంటున్నాడు. ధ్వని మాత్రం బయటికి రావడంలేదు. నేను అతని నోటి దగ్గరగా చెవి ఉంచి వినడానికి ప్రయత్నించాను. చివరికెలాగో ఓపిక తెచ్చుకుని నాకు వినపడేలా అన్నాడు.

"ఇంగువ ఏమిటి?"

"అంటే" అన్నాను నేను.

"అదే... ఇంగువ ఏమిటి?" అన్నాడు మళ్లీ.

ఆ మరుక్షణంలో మగతలోకి జారిపోయాడు. అతని కళ్లు మూతలు పడ్డాయి.

నాకు మతి చెడినంత పని అయింది. లేచి ఇవతలికి వచ్చాను. ముందు హాల్లో కాస్సేపు కళ్లు మూసుకుని కూర్చున్నాను.

'ఏమిటీ చిత్రం' ఇతనికీ అనుమానం ఇంకా తీరనే లేదా. ఇన్నాళ్లు ఇన్నేళ్లు ఈ చిన్న విషయం తెలుసుకోలేకపోయాడా అనిపించింది. ఎప్పటి సంగతి. దాదాపు పదిహేనేళ్ల కిందటి సంగతి.

మేమిద్దరమూ కలిసి చదువుకున్నవాళ్లం. కలిసి తిరిగే వాళ్లం. మమ్మల్ని చూసి అప్పట్లో కొందరు 'రాము-సోము' అనీ, మరికొందరు 'కరటక-దమనకు'లనీ అనేవాళ్లు. మా స్నేహం అంత దృఢంగా ఉండేది. ఒకర్ని ఒకరం చూడక ఉండలేకపోయేవాళ్లం. చదువులు పూర్తయిన తర్వాత అతనికి రెవిన్యూ డిపార్టుమెంటులో ఉద్యోగం వచ్చి ఎటో పోయాడు. నేను బడి పంతులుగా స్థిరపడిపోయాను. అన్నీ తెలుస్తూనే ఉన్నా, రాకపోకలు సాగుతూనే ఉన్నా ముఖావలోకనాలు మాత్రం సహజంగానే తగ్గిపోయాయి. కలయిక సకృత్తు అయింది.

దాదాపు పదిహేనేళ్ల క్రిందట మేమిద్దరం వాడి కొడుకు పెళ్లిలోనో, మా అమ్మాయి పెళ్లిలోనో కలుసుకున్నప్పుడు జరిగింది. పెళ్లి హడావిడి అయిన మరునాడు బంధుజనం అంతా మూణ్నిద్రలకు తరలిపోగా కాస్త ప్రశాంతత చిక్కగానే ఊరి బయటికి షికారుకి బయల్దేరి చాలా దూరం నడిచిపోయాము. ఎన్నో విషయాలు చర్చకు వచ్చాయి. ఎంతో మాట్లాడుకున్నాము. ఏవేవో గుర్తు చేసుకున్నాం. అతడు ఉన్నట్టుండి 'మన జీవితంలో చాలా విషయాలు తెలుసుకోకుండానే వెళ్లిపోతాం...!' అన్నాడు.

'అంటే' అన్నాను నేను.

'అంటేనా ఇప్పుడు ఉదాహరణకు నువ్వు రోడ్డుమీద పోతూ ఉంటావు. అవతల దూరంగా వెళ్తున్న ఎవరినో చూడాలనుకుంటావు. కానీ ఏ లారీయో, ట్రక్కో అడ్డం వస్తుంది. అంతే.. అవతలి మనిషిని ఎప్పటికీ చూడలేవు. అలాగే ఒకప్పుడు ఏదో అనుమానం వస్తుంది. అది తీరకుండానే ఉండి పోతుంది. ఆ అనుమానం తీర్చుకుందామనే అనుకుంటూ ఉంటాము. కానీ వీలుపడదు. ఎప్పటికీ వీలు పడదు. ఏదో చూడాలని అనుకుంటాము. కానీ చూడడం ఎప్పటికీ కుదరదు. అలానే కాలం అంతా గడిచిపోతుంది. చివరకు అట్లాగే చచ్చిపోతాము...!'

"ఇదేమి ధోరణి... వెర్రి ధోరణి" అన్నాను నేను ఆ వాగుడు భరించలేక.

"కాదు .. కాదు.. విను సీరియస్‌గా ఆలోచించు..." అన్నాడు మళ్లీ.

"అది మామూలే అందరికీ.. ఏ మానవుడికీ అన్నీ తెలియవు" అన్నాను.

అతడు మళ్లీ "అన్నీ అక్కర్లేదు. కొన్ని చిన్న చిన్న విషయాలే తెలియవు. ఉదాహరణకు నాకు ఇంగువ అంటే ఏమిటో తెలియదు. చిన్నప్పటి నుంచీ ఈ ప్రశ్న అలాగే ఉండిపోయిందిప్పటి వరకూ... ఎప్పుడూ చూస్తున్నదే కదా! తింటున్నదే కదా! అదేమిటో ఇప్పటికీ తెలియదు నాకు" అన్నాడు.

"అంటే"

"అంటేనా. అది ఏ పదార్థం? చెట్టునుంచి వొస్తుందా! ఏదయినా రసాయనిక పదార్థమా లేక ఒక రకం రాయి వంటిదా? అదీ గాక ఏదన్నా జంతువుకు సంబంధించినదా?"

"నాకు తెలియదు" అన్నాను నేను.

"ఎన్నో సార్లు తెలుసుకోవాలనుకున్నాను. అదేమి చిత్రమో. ఎప్పుడూ వీలు పడలేదు. ఒకసారి ఒక గొప్ప ఫిజిసిస్టు కలిశాడు రైల్లో. చాలాసేపు చాలా విషయాలు మాట్లాడుకున్నాం కూడా. కాని చివరకు ఈ విషయం అడుగుదామనుకుంటూ ఉండగా రైలు ఆగడం,

ఆయన హడావిడిగా దిగిపోవడం జరిగాయి. ఓసారి గుర్తొచ్చి మా అబ్బాయిని అడిగితే వాడు వింతగా చూశాడు తప్ప ఏమీ చెప్పలేదు. మరోసారి ఎవరినో అడిగితే కనుక్కుని చెబుతామన్నారు. కానీ తర్వాత కనిపించి నేనడిగినది ఏమిటో తమకు గుర్తులేదన్నారు. ఇలా అయింది తప్ప నా అనుమానం తీరనేలేదు"

"తీరుతుందిలే. అదేమీ మహా విషయమా, తీరకపోవడానికి. ఎవరినడిగినా చెబుతారు" అన్నాను నేను. కానీ తర్వాత ఆ విషయమే మర్చిపోయాను. వాడు వేరే ధోరణిలో పడ్డాడు.

అప్పటికి జరిగిందంతే.

ఇంతకాలం గడిచాక ఇప్పుడు అతడు చావుబ్రతుకుల్లో ఉన్నాడని కబురందుకుని ఆదుర్దాగా బయల్దేరి వస్తే, నా చెవి దగ్గర అతడు మహా శ్రమ పడుతూ వేసిన ప్రశ్న 'ఇంగువ ఏమిటి?' అని.

నేను లేచి స్నానం చేసి నాలుగు మెతుకులు కతికి మంచం మీద నడుం వాల్చానే కానీ మనసు కుదుట పడలేదు.

పక్కన వారూ, వీరూ కూర్చుని మాట్లాడుకుంటున్నారు. కబురందుకుని కొందరు వచ్చినట్టున్నారు.

"ఎవరో ఒకరు ప్రతి నిమిషం విడవకుండా దగ్గర కూర్చుంటూ ఉండండి" అంటున్నాడొకాయన.

"ముందుగానే పంచలోకి చేర్చి పక్కగా పడుకోబెడితే మంచిదేమో అసలే మంచి రోజులు కావు!" అన్నారు మరొకరు.

నాకు మనస్సు చివుక్కుమన్నది. రాజశేఖరం కష్టార్జితం ధారపోసి ఎంతో ముచ్చటపడి కట్టుకున్న ఇల్లు. ఇతణ్ణి ఈ సమయంలో బైట పడేస్తారా.

"తొందరపడొద్దు. జాగ్రత్తగా చూస్తూ వుంటే లక్షణం తెలుస్తుంది. గురక వంటిదొస్తుంది. చెవుల కింద తమ్మెలు వెనక్కి వంగిపోతాయి. ఒక్కొక్కప్పుడు ఉన్నట్టుండి అదిరిపడడం, వణకడం వుంటాయి. శ్వాసలో మార్పు వస్తుంది. తల ఎగరేయడం వంటి ఏ లక్షణం కనిపించినా వెంటనే పంచలోకి పట్టేయడమే..." అంటున్నారొకరు.

నేనిక కూర్చోలేకపోయాను. లోపలికి వెళ్లి చూస్తే రాజశేఖరానికి అంతకు పది నిమిషాలు ముందే తెలివి వచ్చిందనీ, మళ్లీ మరునిమిషంలో మగత కమ్మిందనీ చెప్పింది కోడలు.

నేను ఇవతలకి వచ్చి ఎవరో ఇచ్చిన కాఫీ తాగి ఇంట్లో నుంచి బయటపడ్డాను.

చిన్నప్పుడు మేముండిన పేట.... ఆ పరిసరాలు బాగా మారిపోయాయి.

నడుస్తూ ఉండగా నాకు రామేశం గుర్తుకు వచ్చాడు. కాలేజీ లెక్చరర్... సీనియర్ బాగా....

వాళ్ల ఇల్లు వెదుక్కుంటూ బయలుదేరాను. పోగా పోగా దొరికింది అది. గేటు తీసుకుని లోపలికి వెళ్లి పంచలో నిలబడి కాలింగ్ బెల్ నొక్కాను. కుక్క ఒకటి భీకరంగా ముందుకు



రాబోయింది.

'టైగర్!' అని అరుస్తూ వొచ్చిందొకావిడ. సన్నగా ఎర్రగా ఉంది. 'ఎవ'రన్నట్టు చూసింది.

నా గురించి నేను చెప్పుకుని 'రామేశం ఉన్నాడా' అని అడిగాను ఏకవచన ప్రయోగంతో. ఆవిడ ఏమనుకున్నదో ఏమో, 'లోపలికి రండి' అన్నది.

"కూర్చోండి. వస్తారిప్పుడే... వచ్చే వేళ అయింది" అన్నది.

సోఫాలో కూర్చున్నాను.

ఆమె లోపలికి వెళ్లి 'నాన్నగారి స్నేహితులై ఉంటారు' అంటున్నదెవరితోనో.

ఒక మెరుపు తీగలాంటి పిల్ల టెన్నిస్ రాకెట్‌తో వచ్చి లోపలికి వెళ్లింది. ఆ తర్వాత బరువైన ఎంసెట్ పుస్తకాలతో పద్దెనిమిదేళ్ల కుర్రవాడొకడు లోపలికి వెళ్లాడు. టైగర్ గుమ్మం పక్కనే పడుకుని చూస్తున్నది.

నేను కళ్లు మూసుకున్నాను కాస్సేపు.

ఎదురుగా గోడ గడియారం సంగీతం పాడుతూ ఎనిమిది గంటలు చూపుతున్నది. నేను కళ్లు తెరిచి టీపాయ్ మీద ఉన్న పత్రికలు తిరగేయడం ప్రారంభించాను. రామేశం ఏ సినిమాకయినా వెళ్లాడేమో! ఎప్పటికి వొస్తాడో...!

ఆమె ముందు హాల్లోకి వచ్చి "రోజూ ఈ పాటికి వచ్చే వారేనండీ. ఇవాళ ఎందుకాలస్యం అయిందో మరి" అంది.

తర్వాత మంచినీళ్లు తెప్పించింది. నన్ను గురించి వాకబు చేసి వివరాలు తెలుసుకున్నది.

అప్పుడు రామేశం వచ్చాడు.

నేను నవ్వుతూ లేచి నిలబడ్డాను. అతడు బాగా లావైనాడు. చెవుల దగ్గర చెంపలు తెల్లబడ్డాయి. నా వంక పరకాయించి చూసి గుర్తుపట్టి, పెద్దగా నవ్వుతూ చేయి పట్టి లాగి కౌగిలించుకున్నాడు.

"ఎన్నేళ్లకు... ఎన్నేళ్లకు కనిపించావు..." అని ఆశ్చర్యపోయాడు.

"నువ్వు ... ఇవ్వాళ ఎక్కడికీ వెళ్లడానికి వీల్లేదు...!"

అంటూ ఆమె వైపు తిరిగి "శారదా! ఈ పూట మనింట్లోనే ఉంటాడు" అని హడావిడి చేసి, పిల్లలను పిలిచి పరిచయం చేశాడు.

నేను చివరకు 'రామేశం! నేను అర్జంటుగా వెళ్లాలి. మరోసారి వస్తాన్లే...!" అన్నాను.

అతడు శాంతించి "అర్జంటా అయితే సరే.. మళ్లీ ఎప్పుడొస్తావు?" అని అడిగాడు.

"ఒస్తానొస్తాను" అన్నాను నేను.

ఆ తర్వాత "ఒక్కసారి ఇలారా.. ఒక్క క్షణం.. నీతో మాట్లాడాలి" అన్నాను.

"ఏమిటేమిటి" అంటూ అతడు దగ్గరగా వచ్చాడు.

ఆమె ఏమనుకున్నదో ఏమో లోపలికి వెళ్లిపోయింది.

"రామేశం! నాకు అర్జంటుగా ఒక సమాచారం కావాలి"

"ఏమిటది" అన్నాడతను ఆశ్చర్యంగా.

"ఏమిటంటే.. ఏమిటంటే... ఇంగువ ఉంది చూడు... మామూలుగా వంటల్లో వాడుకునే ఇంగువ.. అది ఏమిటి. అదేమైనా రసాయనిక పదార్థమా లేక రాయి వంటిదా? ఉప్పులాగా దొరికే మరోటా? అ వివరం చెప్పు...!"

అతడు నివ్వెరపోయాడు. ఈ తర్వాత అదొక రకంగా చూస్తూ 'అదా నీక్కావలసిన అర్జంటు సమాచారం' అన్నాడు.

ఆ తర్వాత నవ్వుతూ తీరిగ్గా కూర్చోబెట్టి, తనూ కూర్చొని రెండు నిమిషాల పాటు వివరం అంతా చెప్పాడు.

ఆ తర్వాత ఏదో అనుమానం వచ్చిన వాడిలా చూస్తూ "ఈ చిన్న విషయం కోసం ఎందుకంత తాపత్రయ పడుతున్నావు" అని అడిగాడు.

"ఏమి లేదులే.. నేను వెళ్లొస్తాను" అంటూ లేచాను హడావిడిగా.

అతడు "ఊళ్లో ఉంటే రేపు తప్పక రావాలి సుమా!" అన్నాడు వెనకనుంచి.

నేను పరుగులాంటి నడకతో రోడ్డు మీదికి వచ్చి కనబడిన రిక్షా ఎక్కి, పదిహేను నిమిషాల్లో రాజశేఖరం ఇంటికి చేరుకున్నాను. రిక్షా వాడికి డబ్బులిచ్చి లోపలికి నడుస్తూ ముందుకు చూశాను. పంచలో ఒకవైపున 'శవం' తలకింద దీపం... సన్నగా ఆడాళ్ల ఏడుపులు... పక్కన అయిదారుగురు ఏదో మాట్లాడుకుంటూ...

రాముడు నా దగ్గరగా వచ్చి "ఇందాకే... మీరటు వెళ్లారా, ఆ తర్వాత కొద్ది నిమిషాలకు కళ్లు తెరిచాడు. ఎవరినో వెతుకుతున్నట్టు చుట్టూ చూశాడు. రెండుసార్లు తల ఎగరేశాడు. అంతే... అంతా అయిపోయింది" అంటున్నాడు.

నాకు కాళ్లు వణికాయి. పంచలో చివరగా కూలబడ్డాను. ★

మధురమైన సంగీతం అలసిన మనస్సును సేదదీర్చే ఔషధం. ఒంటరిగా ఉన్నామనే భావనను దూరం చేసే నేస్తం సంగీతం. ఇష్టమైన పాటలతో మానసిక ఒత్తిడి చాలా వరకు దూరమవుతుంది. 'సంగీతం వింటే శరీరంలో సంతోషానికి సంబంధించిన రసాయనం సిరోటిన్ శాతం పెరుగుతుంద'ంటున్నారు పరిశోధకులు. ఒక్కొక్కరు ఒక్కో రకమైన సంగీతాన్ని ఇష్టపడవచ్చు. అది ఎలాంటి సంగీతమైనా మనస్సును ఆహ్లాదపరుస్తుంది. సంగీతానికి అంతటి మహాత్తు వుంది మరి. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానానికి ప్రతీకగా నిలిచే ఇంటర్నెట్ నేడు వీనులవిందైన సంగీతాన్ని అందించేందుకు చిరునామాగా మారింది. ప్రపంచవ్యాప్తంగా సంగీతాన్నందిస్తున్న ఆన్‌లైన్ సర్వీసుల సంఖ్య ఎంతో తెలుసా..? అక్షరాలా రెండు లక్షలకు పైమాటే! అందులో మన తెలుగు రేడియో గురించి ఇవాళ చెప్పకుందాం.

ఆన్‌లైన్‌లో తెలుగు రేడియో

రేడియో మనకందరికీ సుపరిచితమే. టేబుల్‌పై పెట్టుకునే పెద్దసైజు నుండి అరచేతిలో పట్టేంత చిన్న సైజు వరకు రేడియో రూపాంతరం చెందింది. ఆ తరువాత కొంతకాలం అది మరుగునపడినట్లు కనిపించినా మళ్లీ సరికొత్త రూపంతో అవతరించింది. అదే ఎఫ్‌ఎం. ప్రత్యేకమైన ఎఫ్‌ఎం సెట్లే కాకుండా నేడు ఏ సెల్‌ఫోన్‌లో చూసినా ఎఫ్‌ఎం అనివార్యంగా మారింది. ఎఫ్‌ఎం లేని మొబైళ్లను వినియోగదారులు ఇష్టపడడంలేదంటే అతిశయోక్తికాదు. అంతేకాకుండా ఇంటర్నెట్‌లోనూ తన హవా చూపుతోంది. కోట్లాదిమంది నెటిజన్లను అనుక్షణం అలరిస్తూనే వుంది. ఇంటి నుండి బయటికి వెళితే కాలక్షేపం కోసం ఎఫ్‌ఎం వుండాల్సిందే. కంప్యూటర్ ముందు కూర్చున్నా ఎఫ్‌ఎం వుండాల్సిందే. పాటలు వింటూ పని చేసుకోవడం ఒక వ్యసనంగా మారింది. దీంతో ఈ మధ్యకాలంలో ఎఫ్‌ఎం రేడియో చానెళ్లు, ఇంటర్నెట్ రేడియోలు, ఆన్‌లైన్ సంగీతాన్నందించే వెబ్‌సైట్ల సంఖ్య పెరిగిపోతోంది. 3జి టెక్నాలజీ వంటి సాంకేతిక విజ్ఞానం అందరికీ అందుబాటులోకి వచ్చిన ప్రస్తుత తరుణంలో కంప్యూటర్లు, ట్యాబ్లెట్ పీసీ, మొబైళ్లు అన్నిటిలోనూ ఎఫ్‌ఎం, నెట్ రేడియో విస్తృత వినియోగంలోకి వచ్చింది. ఇవన్నీ ఉచితంగానే అందుబాటులో వుండడం కూడా వీటి విస్తృతికి ఒక కారణంగా చెప్పవచ్చు. ముఖ్యంగా ఎఫ్‌ఎం బాగా అభివృద్ధి చెందింది. దేవరాగం విత్ భారతి, నేను ప్రతీక, ముద్దుగా గుడ్‌మార్నింగ్ చెప్పే సునయన, క్రిష్, ఫాహద్, బ్రేకింగ్ న్యూస్ బాబూరావ్... ఈ పేర్లన్నీ ఎఫ్‌ఎం రేడియో వినేవారికి సుపరిచితాలే. తెలుగు ఎఫ్‌ఎం చానెళ్ల ద్వారా ఇరవై నాలుగు గంటలూ తమ మాటలతో, మధురమైన పాటలతో అలరిస్తుంటారు. ఇప్పుడు నెట్‌లోనే అనేక వెబ్‌సైట్లు ఎఫ్‌ఎం, ఆన్‌లైన్ రేడియోల్లో పాత, కొత్త పాటలను ఇరవైనాలుగు గంటలూ అందిస్తున్నాయి. ఇవేకాకుండా సినిమా పాటలకోసమే మరికొన్ని సైట్లు అందుబాటులో వున్నాయి. అటువంటివాటిలో కొన్నిటి గురించి క్లుప్తంగా...



వాయిస్‌వైబ్స్ (voicevibes)

హైదరాబాదులో మాత్రమే వినగలిగే తెలుగు ఎఫ్‌ఎం చానెళ్ల రేడియో మిర్చి, రేడియో సిటీ, రెడ్ ఎఫ్‌ఎం, రెయిన్‌బో ఎఫ్‌ఎం, వివిధభారతి మొదలైనవి ప్రపంచవ్యాప్తంగా http://www.voicevibes.net/ నుండి వినొచ్చు. సభ్యత్వంగానీ మరేవిధమైన నిబంధనలు గానీ లేకుండా పూర్తి ఉచితంగా ఈ సైట్‌నుండి తెలుగు పాటలను వినొచ్చు.

టోరి (Tori)

తెలుగులో ఆన్‌లైన్‌లో రేడియో వినాలనుకునే వారికి అద్భుతమైన సైట్ టోరీ. తెలుగువన్ వారు నిర్వహిస్తున్న దీనిలో పది తెలుగు చానళ్లు ఉన్నాయి. ఘంటసాల పాటలు, రెహమాన్ పాటలు, సరికొత్త పాటలు, ఆల్ టైం హిట్స్, టోరీ లైవ్ అనే అయిదు వైవిధ్యమైన చానెల్స్‌తో పాటు యుఎస్ పసిఫిక్, యుఎస్ ఈస్ట్రన్, యుకె, ఐఎస్టీ, ఆస్ట్రేలియా అనే మరో అయిదు చానెళ్లు కూడా ఉన్నాయి. ఈ చివరి చానెళ్లలో ఆయా దేశాల సమయాలను బట్టి పాటలు, కార్యక్రమాలు వస్తాయి. అమెరికా, లండన్, ఇండియా, ఆస్ట్రేలియా సమయాలకనుగుణంగా

రేడియో ఏర్పాటు చేయబడింది. దీనిలో వాణిజ్య ప్రకటనలు కూడా చాలా తక్కువ. ఇది పూర్తిగా ఉచితం. మనకు ఓపిక ఉండాలే గానీ ఇరవై నాలుగు గంటలపాటూ పాటలు వినవచ్చు. బ్లాక్‌బెర్రీ, ఐఫోన్, నోకియా ఇ-సిరీస్ వంటి మొబైల్ ఫోన్లలో కూడా వినొచ్చు. ఇక http://www.toucheradio.com/ లోకి వెళ్ళడమే తరువాయి.

స్క్రీమర్ (screamer)

మీ పీసీలో నుండే వేలకొద్దీ ఆన్‌లైన్ రేడియో స్టేషన్లలో పాటలు వినాలని ఉందా? అయితే ఈ చిన్ని సాఫ్ట్‌వేర్ screamerతో మీ కంప్యూటర్‌ను ఓ వినోద ప్రపంచంగా మార్చుకోండి మరి. కంప్యూటర్‌లో పనిచేసుకుంటూనే అనేక రేడియో స్టేషన్లలో పాటలు, న్యూస్... వినొచ్చు. అంతేకాదు నచ్చిన వాటిని రికార్డ్ చేసుకునే సదుపాయం కూడా వుంది. http://www.4shared.com/file/111717874/52ce9dae/screamer043.html నుండి డౌన్‌లోడ్ చేసుకొని, ఇన్‌స్టాల్ చేసుకోవాలి. దాని షార్ట్‌కట్ ఐకాన్‌పై క్లిక్ చేసుకుంటే చాలు. చిన్న ప్లేయర్ వస్తుంది. దీనిలో అనేక ఆప్షన్లు లభ్యమవుతున్నాయి. ఓసారి ప్రయత్నించండి.

మనసుతో

ఈ మధ్యే మొదలైన మరో రేడియో సైట్ www.manasutho.com ఇది నిరంతరాయంగా పాటలను వినిపిస్తూనే ఉంటుంది. ఈ సైట్‌ను కూడా చాలా అందంగా డిజైన్ చేశారు. దీనిలో యుగళగీతాలు, సోలో గీతాలు, ప్రేమ గీతాలు వంటి విభాగాలు కూడా పొందుపరిచారు. మరో తెలుగు రేడియో. ఇది ఇంటర్నెట్ ఎక్స్‌ప్లోరర్‌లో మాత్రమే పని చేస్తుంది. http://livetvchannelsfree.in/teluguradio.html ఇక్కడ తెలుగుతో బాటు మరి కొన్ని భారతీయ బాషలలోని పాటలు వినే అవకాశం ఉంది.

రేడియో ఖుషీ

నెటిజన్లలో బాగా ప్రాచుర్యం పొందిన రేడియో సైట్ ఇది. ఇందులో తెలుగు, హిందీ భాషలలో రేడియోలు ఉన్నాయి. తెలుగు విభాగంలో మీరు కోరిన పాటలు, హిట్ పాటలు, భక్తి సంగీతం, అభినందనలు మొదలైనవాటిని http://www.radiokhushi.com/ నుండి పొందవచ్చు.

తెలుగు ఎఫ్ఎంఎస్

తెలుగు పాటలను అందించే మరో రేడియో సైట్ ఇది. ఇందులో రేడియో మాత్రమే కాక ప్రముఖ సంగీత దర్శకుల పాటలు కూడా అందిస్తున్నారు. http://www.telugufms.com/. సైట్‌లో ఇరవైకి పైగా వివిధ విభాగాలు ఉన్నాయి. మరో కొత్త రేడియో చానెల్ http://radiojosh.com/. ఇందులోనూ తెలుగు, హిందీ పాటలు వినొచ్చు.

లైవ్ 365 (live365)

ప్రపంచవ్యాప్తంగా ప్రసారమవుతున్న రకరకాల సంగీతాన్ని ఇంట్లోనే కూర్చుని 365 రోజులు ఆస్వాదించేందుకు, రకరకాల గీతాలను వీనుల విందుగా వినిపించే ఆన్‌లైన్ సర్వీసులు కోకొల్లలు. పాప్ మ్యూజిక్ మొదలుకొని షేకాడించే రాక్ మ్యూజిక్, తన్మయత్వానికి లోనుచేసే భారతీయ సాంప్రదాయ సంగీతం వరకు ఆస్వాదించవచ్చు. నచ్చిన వాటిని పీసీలో నిక్షిప్తం చేసుకోవచ్చు. మన దేశానికి చెందిన మ్యూజిక్ ఛానళ్లను వినాలంటే www.live365.com/genres/indian లోకి లాగిన్ అవ్వాల్సిందే.

ఇన్నాళ్ళగా తన వినియోగదారుల ముచ్చట్లూ, తీపి జ్ఞాపకాలను పంచుకున్న ఫేస్‌బుక్... వారిని సంగీత ప్రపంచంలో ఓలలాడించేందుకు సిద్ధమవుతోంది. తన వినియోగదారులకు వ్యక్తిగత మీడియాగా మారిపోయిన ఫేస్‌బుక్ వారికి మరింత ఉత్సాహాన్ని అందించేందుకు పాటలు, సినిమాలు, వీడియోగేమ్స్‌ను అందించేందుకు సమాయత్తమవుతోంది. అంతేగాక ఫ్రీ మ్యూజిక్, వ్యక్తిగతంగా సేకరించిన పాటలు, దృశ్యాలను అప్‌లోడ్ చేసుకునే సదుపాయాన్నీ ఫేస్‌బుక్ అమల్లోకి తీసుకురావాలనుకుంటున్నట్లు సమాచారం. ఇప్పటికే ప్రముఖ సోషల్ వెబ్‌సైట్లు గూగుల్, యూట్యూబ్‌లు ఈ తరహా సేవలను తమ ఖాతాదారులకు అందిస్తున్నాయి.

ప్రపంచంలో ఏ దేశంలో ఉన్నా తెలుగు పాటలు వినే అవకాశం ఉంది. ఒక్క తెలుగుకే పరిమితం కాకుండా ఏ భాషలోనైనా వారివారి అభిరుచులకనుగుణంగా మనసును ఉల్లాసపరిచే సంగీతం అందుబాటులో వుంది. చిమట మ్యూజిక్, ఆంధ్రాఫోక్స్, రాగా, రాగలహరి, మ్యూజిక్ ఇండియా ఆన్‌లైన్ వంటి సైట్లలో కూడా తెలుగుపాటలు అనంతంగా లభ్యమవుతున్నాయి. మరెందుకాలస్యం. సంగీతసాగరంలో విహరించండిక...

-కె.ఎక్స్.రాజు

ఈ న్యూస్

ఫేస్‌బుక్‌లో హ్యాకర్లు పడ్డారు

బెంగుళూరుకి చెందిన రెండు లక్షల మంది ఫేస్‌బుక్ ఎకౌంట్లను హ్యాక్ చేశారు. వారికి సంబంధించిన వెబ్ లింక్స్‌లో బూతు బొమ్మలతో కూడిన ఇమేజ్‌లను వారి స్నేహితులు, కుటుంబ సభ్యులకు పంపడం జరిగిందని సమాచారం. వివరాల్లోకి వెళితే నవంబర్ 13 ఆదివారం అర్ధరాత్రి సుమారు ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఫేస్‌బుక్ ఎకౌంట్లలో ఆరు లక్షల మంది ఎకౌంట్లను హ్యాక్ చేశారు. ఈ ఆరు లక్షలలో బెంగుళూరుకి చెందిన ఫేస్‌బుక్ యూజర్లు 2లక్షల మంది ఉండడం విశేషం. ఈ విషయంపై స్పందించిన ఫేస్‌బుక్ యాజమాన్యం స్పామ్ మెయిల్స్ ద్వారా హాకర్లు ఈ పని చేశారని తెలిపింది. దీనివల్ల కొంతవరకు నష్టం వాటిల్లిన మాట వాస్తవమేనంది. రాబోయే కాలంలో ఫేస్‌బుక్ యూజర్లని స్పామ్‌తో పాటు, కొన్ని అనధికార కంటెంట్ నుండి కాపాడతామని హామీ ఇచ్చింది. ఈ పనికి పాల్పడిన వారిపై తప్పకుండా చర్యలు తీసుకుంటామని ఫేస్‌బుక్ యాజమాన్యం తెలిపింది.





ప్రత్యేకం

తేట మాటల గురజాడ... ప్రజల భాషకు గురుజాడ...



గుర్తునా ముత్యాల సరములు
కూర్చుకుని తేటైన మాటలు
కొత్త పాతల మేలు కలయిక
క్రొమ్మెరుంగులు జిమ్మగా

మెచ్చనంటావీవు, నీవిక
మెచ్చకుంటే మించిపాయెను
కొయ్య బొమ్మలె మెచ్చు కళ్లకు
కోమలుల సౌరెక్కునా?

ఆకులందున అణిగిమణిగి
కవిత కోకిల పలుకవలెనోయ్
పలుకులను విని దేశమం
దభిమానములు మొలకెత్తవలెనోయ్

దేశమంటే మట్టికాదోయ్
దేశమంటే మనుషులోయ్!

దేశభక్తి గేయంలో వేర్వేరు చోట్ల గల ఈ చరణాలను పరిశీలిస్తే గురజాడ అప్పారావు భాషతో పాటు భావాలు కూడా తెలుస్తాయి. పాతలోనే కొట్టుమిట్టాడకుండా కొత్తను జోడించాలి. అది హృద్యంగా వుండాలి. హృదయానికి హత్తుకోవాలంటే తేలికైన మాటల్లో చెప్పాలి. ఆ చెప్పేది దేశంపై అభిమానం కలిగించేలా వుండాలి. దేశమంటే మనుషులే గనక వారిపై అభిమానం కలగాలి. ఆ మనుషులలో చైతన్యాన్ని తట్టిలేపేలా వుండాలి. ఇది ఆయన దృక్పథం.

ముత్యాల సరాలులో గురజాడ ఈ మాటలు చెప్పడంతో తెలుగు సాహిత్యం ముఖ్యంగా కవిత్వంలో కొత్త యుగావిష్కరణమైంది. అప్పటి వరకూ లిఖితంగా వున్నదంతా కవిత్వం అంటే పాటలూ పద్యాలు లేదా పద్య నాటకాలే.ప్రజలు పాడుకునే పాటలకు కావ్య గౌరవం లేదు. దాన్ని గ్రామ్యం అంటే పూరోళ్ల భాష అని ఈసడిస్తున్నారు పండితులు. తిక్కన, వేమన వంటి ఏ కొద్ది మందినో మినహాయిస్తే అప్పటి వరకూ కవులు ప్రజలకు అర్థం కాని భాషలోనే రాసి వెలిగిపోతున్నారు. బ్రిటిష్ వారి హయాంలోనూ కొనసాగిన సంస్థానాధీశులను ఆశ్రయించుకుని క్షీణయుగ ప్రబంధాలను సృష్టిస్తున్నారు. ఇలాటి సమయంలో రంగ ప్రవేశం చేసిన గురజాడ భావాలను, భాషను కూడా మార్చిపారేశాడు. ప్రజల భాషకు పట్టం కట్టాడు. దీని వెనక ఆయన ప్రజాస్వామిక స్పృహ వుంది. ప్రజలపై ప్రేమ వుంది. తెలుగు పట్ల అపారమైన అభిమానం వుంది.

తమిళుల వలె తెలుగులో ఎందుకు ప్రజల పాటలు పాడుకోవడం లేదు? మాతృభాషను వదలి ఎందుకు ఇంగ్లీషులోనో సంస్కృతంలోనూ పైవర్గాలు రాస్తున్నాయి? ఈ ప్రశ్నలు గురజాడను వేధించాయి. ఇంగ్లీషు వారు కూడా స్వాతంత్రోద్యమ ప్రథమ దశలో వచ్చిన పునరుద్ధరణ వాదాన్ని ఎదుర్కోవడానికి గాను సంస్కృతానికి పోటీగా ప్రాంతీయ భాషలను ప్రోత్సహిస్తున్నారు. వివిధ చోట్ల బ్రిటిష్ అధికారులు స్థానిక భాషలను అధ్యయనం చేసి నిఘంటువులు రాస్తున్నారు. బ్రౌన్,క్యాంప్‌బెల్ వంటివారంతా ఆ కోవలో వారే. గురజాడ పుట్టిన విజయనగరంలోనూ ఈట్సు దొర ఆ కోవకు చెందిన వారే.సనాతన కుటుంబంలో పుట్టినా మొదటి నుంచి విశాల దృక్పథంతో వినూత్నంగా ఆలోచించే గురజాడను కూడా ఈ సమస్య ఆకర్షించడంలో ఆశ్చర్యం లేదు. మొదటి నుంచి ఆయన రచనా వ్యాసంగంతో పాటు భాషాధ్యయనం కూడా చేస్తూ వచ్చాడు. గ్రాంథికాన్ని వదలిపెట్టి ప్రజల భాషలో రాయడం, ఆ భాషలో చదువు చెప్పడం ద్వారా నవ భావాలు వేగంగా వ్యాపిస్తాయని గుర్తించాడు. ఇంగ్లీషు సంస్కృత భాషల్లో గొప్ప పరిజ్ఞానం కలిగి వుండికూడా ప్రజల భాషలో రచనలు చేయాలని సంకల్పించాడు. అందుకోసమే మొదట నాటక ప్రక్రియను ఎన్నుకున్నాడు.1892లో 'కన్యాశుల్కం' రాశాడు. అప్పటికే ఆయనకు భాష విషయంలో స్పష్టత వుంది.

"గ్రామ్యం అని పొరబాటు పేరుపెట్టి పిలిచే వాడుక భాషను కావ్య రచనలో ప్రవేశపెడితే ఉత్తమ కావ్యాల గౌరవం దిగజారిపోతుందనే విమర్శను మనం లెక్కచేయనవసరం లేదు. ఎందుకంటే కావ్య ప్రశస్తిని ప్రయోజనాన్ని నిర్ణయించేది సనాతన వ్యాకరణవేత్తల చాందసాలు కావు. భాషా విజ్ఞాన శాస్త్రం బాగా అభివృద్ధి చెందిన ఈ రోజులలో అంతకన్నా మంచి గీటురాళ్లు మనకు అందుబాటులోకి వచ్చాయి"

11 ఏళ్ల తర్వాత ఆ నాటకాన్ని పూర్తిగా సంస్కరించి మరింత జన రంజకంగా తీర్చిదిద్దాడు. సనాతన వాదుల చాందసాలపై అగ్గి కురిపించిన ఆ నాటకంలో భాష అచ్చమైన తెలుగు భాష.తను జీవించిన విజయ నగరం ప్రాంతంలో సద్బ్రాహ్మణ వర్గాల నుంచి వారి దృష్టిలో పామరులైన వారి భాష వరకూ అన్ని అందులో కనిపిస్తాయి. 'అన్నీ వేదాల్లో వున్నాయష' అనే అగ్నిహోత్రావధాన్ల నుంచి అమాయకపు బుచ్చమ్మ గడసరి మధురవాణిలే గాక అసిరిగాడి వంటి పాత్రల వరకూ వాటి భాషనే అవి మాట్లాడతాయి.ఆ నాటికి ఇది గొప్ప విప్లవమే.ఇన్నిటి మధ్యనా ఇంగ్లీషు సంస్కృతం అర్థం లేకుండా మిళాయించి మాట్లాడే గిరీశం కూడా– ఇదంతా గురజాడ అద్భుత రచనాశక్తినే గాక పరిశీలనా దృష్టిని కూడా చెబుతుంది. ముఖ్యంగా భాష కోణంలో–

పెరిగి విరిగితి/ విరిగి పెరిగితి/ కష్టసుఖముల/ సారమెరిగితి/ దేవతలతో/జోడుకూడితి/ రక్కసులతో/ కూడి ఆడితి/ కొత్త మిన్కుల/ తెలివి పటిమను/ మంచిచెడ్డల మార్చితిన్ అన్న గురజాడ సమాజాంలో పాతుకు పోయిన అభిప్రాయాలను కూకటి వేళ్లతో పెకిలించాడు. అందుకు సమాస భూయిష్టమైన సనాతన భాషను కూడా తిరస్కరించాడు.

"సంకెళ్లను ప్రేమించే వాళ్లు దాన్ని – అనగా గ్రాంథిక భాషను – ఆరాధించవచ్చు గాక. నా వరకు నేను నా మాతృభాష సజీవమైన తెలుగు.ఇటాలియన్ ఆఫ్ ద ఈస్ట్ అనిపించుకున్న ఈ తెలుగులో మన సుఖాల్ని మన దుఃఖాల్ని వెల్లడించుకోవడానికి మనం ఎవరమూ సిగ్గుపడనవసరం లేదు గాని కాగితం మీద పెట్టడానికి కొందరు సిగ్గు పడుతున్నారు" అని ఆయన 'కన్యాశుల్కం' రెండవ ముద్రణ పీఠికలో రాశారు.

"నాది ప్రజల వుద్యమం.ఎవరినీ సంతోష పెట్టడానికి దాన్ని వదులుకోలేను" అని ప్రకటించారు. కందుకూరి వీరేశలింగం, గురజాడ అప్పారావు, గిడుగు

రామ్మూర్తి తెలుగు జాతి తొలి వైతాళికులనే మాట తరచూ వింటుంటాము. వీరిలో సంస్కరణ దృష్టి, సాహిత్య శక్తి అందుకు కారణాలు. వీరేశలింగం సంస్కరణయోధుడే గాక సాహిత్య యజ్ఞం కూడా సాగించాడు. అయితే ఆయన కూడా చాలా కాలం వరకూ భాష విషయంలో చాందసంగానే వుండేవాడు. కాని గురజాడ గిడుగు మాత్రం మొదటి నుంచి వ్యవహారిక భాషా వ్యాప్తికి పోరాడుతూనే వచ్చారు. విద్యా రంగంలోనూ పిల్లలకు సులభంగా అర్థమయ్యే తెలుగును తీసుకురావడానికి ఎంతగానో శ్రమించారు. జయంతి రామయ్య పంతులు వంటి వారు ఆనాడు వారికి అడ్డు తగిలితే ఆ అభ్యంతరాలను తుత్తునియలు చేస్తూ ముందుకు నడిచారు.

"మా వాళ్ల దృష్టిలో - తెనుగు ఒక సభ్య భాష కాదు. తెనుగులో సాహిత్య కృషి చేయడం అకార్య కరణం. తెనుగులో కావ్యరచన చేయడం అంటే మరి భట్రాజు అయిపోవడం. ఈ విషయమై మా నాయన గారికి గట్టి నమ్మకమే వుండేది. వారికి మా చిన్నాయన గారు తోడుపడ్డారు. వారే కాదు. వైదిక విద్యలు నేర్చిన బ్రాహ్మలెవరయినా ఇదే మచ్చు. సాధారణంగా ఇంగ్లీషు వాక భాషే వారి దృష్టిలో.తెనుగు మాత్రం కాదు. సంస్కృతమే భాష. ముఖ్యంగా అది చదివితే గౌరవం. సంస్కృతం అభ్యసించి వుండకపోయినా కర్మిష్ఠులైన వైదికులు సంస్కృత శబ్దాలే వాడతారు తరచు. ఆజ్యం అంటారు గాని నెయ్యి అనరు.పెళ్లి అంటే నీచకం. వివాహం అనాలి" అంటూ 1891లో పుట్టిన శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి తన జ్ఞాపకాలు రాశారు. ఆయనే గురజాడ ప్రభావాన్ని ఇలా అభివర్ణించాడు:

"దేశం ఎంతగా పరుల పాదాల కింద నలిగిపోవాలో అంతగా నలిగిపోయాకా జాతి ఎంతగా బానిస అయిపోవాలో అంతగానూ బానిస అయిపోయాక, భాష ఎంతగా శృంఖలాబద్ధం అయిపోవాలో అంతగానూ శృంఖలాబద్ధం అయిపోయాక సాహిత్యం ఎంతగా దిగజారిపోవాలో అంతగానూ దిగజారి పోయాక భవిష్యత్తు ఎంతగా అంధకార బందురం అయిపోవాలో అంతగానూ అంధకార బందురం అయిపోయాక పుట్టుకువచ్చాడీ మహాకవి. తూర్పు బలబల తెల్లవారెను/ తోకచుక్కయు వేగు చుక్కయు/ ఒడయు డౌ వేవెల్లుకొలువుకు/ వెడలి మెరిసిరి మిన్ను వీధిని తోకచుక్క విచ్చిత్తికి సూచకం. వేగుచుక్క మహోదయానికి సూచకం. నిజమే. ఈ తోకచుక్క ఏమిటి? ఈ వేగుచుక్క ఏమిటి? తర్వాత జరిగిన మహోదయం ఏమిటి? అంటే వశ్య వాక్కులు భమిడిపాటి కామేశ్వరరావు గారు గిడుగు రామ్మూర్తి పంతులు గారే తోకచుక్క అనీ, గురజాడ అప్పారావు గారే వేగు చుక్క అని వ్యాఖ్యానం చేశారు. .. కాకినాడలో ఆంధ్ర సాహిత్య పరిషద్వార్షికోత్సవం జరిగింది... తొలినాడు కిళాంబి రామావతారం గారూ, మలినాడు పిఠాపురం మహారాజులుంగారూ(?) అధ్యక్షత వహించి కార్యక్రమం నడిపించారు.ఆ కార్యక్రమం ఏర్పరచిన వారూ పైని వుండి పర్యవేక్షించిన వారూ మాత్రం జయంతి రామయ్య పంతులు గారు. మరునాటి పొద్దున కొన్ని తీర్మానాలు జరిగాయి.ఆ సందర్భంలో గిడుగు రామ్మూర్తి పంతులు గారు వ్యవహారిక భాషా వాదం ప్రతిపాదించగా గురజాడ అప్పారావు గారు బలపర్చారు. అప్పటికాయిద్దరే వ్యవహార భాషా వాదులు... గిడుగు రామ్మూర్తి పంతులు తీవ్ర ప్రచారంతోనూ అప్పారావు గారి అమర రచనలతోనూ భాషా కాశం మీది కారు మబ్బులు విడిపోయాయి.'

మొత్తంమీద తెలుగులో నూతన సాహిత్య సృష్టి కోసం ఘర్షణ భాషా సమస్యపైన జరగడంలో గొప్ప ఔచిత్యముంది. గురజాడ 'అసమ్మతి పత్రం'లో దానికి సమగ్ర రూపమిచ్చారు. మద్రాసు విశ్వవిద్యాలయం 1911లో ఇంటర్మీడియేట్ విద్యార్థులు తెలుగు పరీక్షల్లో వ్యాసరచనలో ఎలాంటి భాష, శైలి ఉపయోగించాలనే దానిపై ఒక సంఘాన్ని నియమించింది. గురజాడ దానిలో సభ్యుడుగా వున్నారు. ఈ విషయమై సంఘం మూడు, నాలుగేళ్ళు తీవ్రంగా తర్జన భర్జనలు జరిపింది. ఛాందసులు వ్యవహార భాషను అనుమతించరాదంటూ విపరీతమైన ప్రచారం సాగించారు. వాదనలకు తలపడ్డారు. కాగా గురజాడ, గిడుగు వంటి వారు. వాటిని పూర్వపక్షం చేసేలా మరింత శక్తివంతమైన వాదనలు చేశారు. అయితే కమిటీలో ఛాందసులకు ఆధిక్యత వచ్చేలా సభ్యులను మార్చడంతో ఆ సంఘం తిరోగామి నిర్ణయాన్ని తీసుకుంది. ఇది హానికరమైన నిర్ణయమని, విద్యాభివృద్ధికి విఘాతం కలిగిస్తుందని వివరిస్తూ అసమ్మతితో, ఆవేదనతో గురజాడ సమర్పించిన పత్రం ఇది.

"తెలుగు సాహిత్యానికి సంకెళ్ళు వేసి కడుపు మాడ్చడమా లేక దానికి జవసత్వాలిచ్చి ఒక గొప్ప నాగరిక శక్తిగా రూపొందించుకోవడమా అనేది మనపైనే ఆధారపడి వుంది" అని ఆయన హెచ్చరించారు. గ్రాంథిక భాషా వాదుల తిరోగామి వాదనలను తిప్పి కొట్టడం కోసం గురజాడ వివిధ దేశాల, వివిధ భాషల అనుభవాలను, పరిణామక్రమాన్ని ఉటంకించి నచ్చజెప్ప ప్రయత్నించారు.

తెలుగులో వ్యర్థ పదాల బాహుళ్యాన్ని అనుబంధంలో వివరించిన తీరుచూస్తే మామూలు పాఠకుడు ఈ రోజుకైనా ఆశ్చర్యపోతాడు. ఉదాహరణకు స్త్రీ అనే భావానికి 130 పర్యాయ పదాలుండగా ఏడు మాత్రమే వాడుకలో వున్నాయి. అందం అనే భావాన్ని చెప్పడానికి 91, మన్మధుడు అనే భావానికి 88 పదాలు, ప్రేమకు 71 పదాలు వున్నాయని వివరించారు గురజాడ. మృతభాష అయిన సంస్కృతాన్ని మొత్తంగా సొంతం చేసుకున్నందునే తెలుగులో ఈ విధమైన పరిణామం వచ్చిందని, ఛందస్సు తెచ్చి పెట్టి చిక్కుల మూలంగా ఈ తలబరువు పదజాలాన్ని భాషలో నిలుపుకున్నామని వివరణ ఇచ్చి, దీన్నంతటినీ వదిలించుకోవలసిన ఆవశ్యకత ఎరుకపరచారు. అయితే వాడుక భాషలో రచనలు ప్రారంభించిన వారు నిర్జీవంగా, శిల్పరహితంగా వ్యవహరించడాన్ని కూడా ఖండించారు.

గురజాడకు భాష పరంగానేకాక, సామాజికంగా కూడా దూరదృష్టి వుందనడానికి ఆయన ఉటంకించిన క్రింది వాక్యాలే ప్రబల నిదర్శనం (ఇవి ప్రొఫెసర్ విట్నీ చెప్పినవి).

"ఇప్పటి వరకు చరిత్రలో ఈ విధమైన ఛాందసత్వ ప్రభావం ఒక వర్గానికే పరిమితమై వుంటూ వచ్చింది. పండితులూ లేదా పూజారి కులం వారు జాతీయ సాహిత్య సంరక్షకులూ, ఆ సాహిత్య భాషా రక్షకులు కాగా విశాల ప్రజా బాహుళ్యానికి ఆ భాష, ఆ సాహిత్యమూ అపరిచితము, దూరమూ అయ్యాయి. ఎందువల్లనంటే మొత్తం సమాజం నానా అవసరాలను తీరుస్తూ వాటి మార్పులకు అనుగుణంగా తన అంగాలను మార్చుకోని భాష ఏదైనా సజీవంగా వుండజాలదు. అది మామూలు వాడుక నుంచి వేరుపడి ఒక వర్గం వారి గుత్తసొమ్ముగా మారిపోయినప్పుడు అవశ్యమైన దాని సహజ పెరుగుదల ఆగిపోతుంది..."

రాజకీయ రంగాల్లో లాగే భాషా రంగాల్లో కూడా ప్రభు వర్గతత్వమూ, వేర్పాటుతత్వమూ పతనంగాక తప్పదు. అనేకుల అవసరాలు, ప్రయోజనాలు అల్ప సంఖ్యాకుల ప్రయోజనాల కన్నా ముఖ్యమైనవి. చివరకు వాటిదే పైచేయి అవుతుంది."

విశ్వ విద్యాలయంలో జరిగిన కుట్రల వల్ల కమిటీ స్వరూపం మార్చడంతో ఆ వాదన నాడు గెలవలేదు గాని తర్వాత నిజంగానే వ్యవహారిక భాషావాదం జయించి, ప్రజలభాష పైచేయి సాధించింది. తెలుగుదేశంలో అన్ని ప్రాంతాలకూ ఉపయుక్తమైన ఏక రూప వ్యవహార భాష ఏర్పడడానికి గల అవకాశాలను గురజాడ శాస్త్రీయంగా విశ్లేషించారు. ఆ రకమైన ఏకరూప భాష నేడు చాలా సహజంగా అల్లుకుపోయింది. మనం పత్రికలు పుస్తకాలు సినిమాలు టీవీలు అన్నిటినీ చదివి చూసి ఆనందిస్తున్నది ఆ కారణంగానే.

పాఠ్యపుస్తకాలలో ఈ విధమైన కృతక భాషా సాహిత్యం బోధించడంవల్ల విద్యార్థులు ఎన్ని నరకయాతనలకు గురవుతున్నారో గురజాడ సానుభూతితో వివరించారు. ఈ నాటికి కూడా మనం నిజమైన వాడుక భాషా వ్యాప్తి లక్ష్యాన్ని పూర్తిగా సాధించలేదని చెప్పక తప్పదు. చిన్న పిల్లల పుస్తకాల్లోనూ ఎంతో కఠిన పదాలు కనిపించడం కద్దు. ఇక ఆధునిక అనువాద పాఠ్యపుస్తకాల పరిస్థితి మరింత దయనీయంగా వుంది. ఈ రంగంలో ఇంకా ఎంతో కృషి చేసి ఆచరణయోగ్యమైన మెరుగుదల సాధించిననాడే గురజాడ, గిడుగుల ఆశయ సాధన పూర్తయినట్లు భావించాలి. మాతృభాష పరిరక్షణ పేరిట ఉద్యమించేవారు పొరబాటున కూడా సనాతన ధోరణుల వైపు కొట్టుకుపోరాదని కూడా గురజాడ జీవిత సందేశం.

- తెలకపల్లి రవి

అట్టమీది కథ

దేశంలో వివిధ రాష్ట్రాల్లో వున్న అపార ఖనిజ సంపద మైనింగ్ మాఫియాల క్రీనీడన మాయమవుతోంది. ఉత్తరప్రదేశ్, జార్ఖండ్, బీహార్ వంటి రాష్ట్రాల్లో బొగ్గు గనుల మాఫియా, ఒడిషాలో బాక్సైట్ గనులపై కార్పొరేట్ మాఫియా, ఆంధ్రప్రదేశ్, కర్నాటక రాష్ట్రాల్లోని ఇనుప గనులపై రాజకీయ మాఫియా, గోవాలోని సముద్ర తీరంతో పాటు ఆయా రాష్ట్రాల నదీ గర్భాల్లో వాగులూ వంకలతో సహా ఇసుకను కొల్లగొడుతున్న స్థానిక ఇసుక మాఫియాలు... ఇలా ఎక్కడికక్కడ భూగర్భంలో వున్న అపార ఖనిజ సంపదను ఈ మాఫియాలు కొల్లగొడుతున్నాయి. ఈ మాఫియాలకు అన్నిచోట్లా ఏలికల అండదండలు అపారం. మైనింగ్ మాఫియా ఇనుప ఖనిజాన్ని కొల్లగొట్టగా, యుపి, జార్ఖండ్, బీహార్ రాష్ట్రాల్లోని మైనింగ్ మాఫియా ఆదివాసీలను బెదిరిస్తూ, అడ్డు వచ్చిన వారి ప్రాణాలు తీస్తూ అక్కడి బొగ్గు నిల్వలను కబళిస్తోంది. ఇక ఒడిషాలోని బాక్సైట్ నిల్వలపై కన్నేసిన కార్పొరేట్ మాఫియా అక్కడి గిరిజనులను తరిమి కొడుతోంది. దేశంలో సరళీకృత ఆర్థిక విధానాలను అమలు చేయనారంభించిన తర్వాత మరింత దిగజారిన పరిస్థితులు... వివరాలు...



మైనింగ్ మాఫియా

మహా డేంజరస్

- వివి వరప్రసాద్

ధన్‌బాద్ మైనింగ్ కాంప్లెక్స్‌లో కోల్ మాఫియాదే ఆధిపత్యం. ధన్‌బాద్‌తో ప్రారంభమయ్యే జార్ఖండ్‌లోని బొగ్గుగనుల ప్రాంతంలో... ఈ మాఫియా తన ఆధిపత్యాన్ని నిలుపుకునేందుకు ఉద్యోగులు, కార్మికులను కులాలవారీగా చీల్చి తన పబ్బం గడుపుకుంటోంది. ఇక్కడి నుండి బొగ్గు అక్రమంగా తరలించి బ్లాక్‌మార్కెట్‌లో విక్రయించటం, తప్పుడు లెక్కలు, తప్పుడు కాంట్రాక్ట్‌లు, ప్రభుత్వంతో సంబంధం లేకుండా అక్రమ మైనింగ్ లీజుల వంటి వ్యవహారాలు ఇక్కడ సర్వసాధారణం. ఒక రకంగా మైనింగ్ మాఫియా ఆధ్వర్యంలో ఇక్కడ సమాంతర ఆర్థిక వ్యవస్థ నడుస్తోంది. గనుల నుండి తస్కరించిన బొగ్గును దూరప్రాంతాలకు తరలించి విక్రయించటంతో పాటు అక్రమంగా రోడ్లు, మైనింగ్ గోడౌన్లు, విక్రయ కేంద్రాలను కూడా ఈ మాఫియా నిర్వహిస్తోంది.

రు.2వేల కోట్ల బొగ్గు అక్రమ వ్యాపారం

బొగ్గుగనులకు పుట్టిల్లయిన జార్ఖండ్‌లో బొగ్గు అక్రమ వ్యాపారం పెరుగుతున్న కొద్దీ ప్రభుత్వ ఆదాయానికి గండిపడుతోంది. ప్రతినెలా ఈ అక్రమ వ్యాపారం కారణంగా ప్రభుత్వ ఖజానాకు వేల కోట్ల రూపాయల గండి పడుతోంది. జార్ఖండ్, బీహార్ రాష్ట్రాలలో జరుగుతున్న అక్రమ బొగ్గు వ్యాపారం ద్వారా రెండు రాష్ట్రాల ఖజానాకు రు.2000 కోట్ల మేర గండి పడినట్లు కేంద్ర దర్యాప్తు సంస్థ సిబిఐ తాజాగా వెల్లడించింది. ఈ అక్రమ వ్యాపారంలో దాదాపు 200 మందికి పైగా రిజిస్టర్డ్ వ్యాపారవేత్తలు కూడా వున్నారట. వీరితో పాటు ఔరంగాబాద్‌లోని జ్ఞాన్ ఇండస్ట్రీస్, ఆరాలోని ఎస్సార్ ఇండస్ట్రీస్, జార్ఖండ్‌లోని సెల్లార్, బాలాజీ ఇండస్ట్రీస్ వంటి సంస్థలకు కూడా ఈ అక్రమ వ్యాపారంలో వాటా వుందని సిబిఐ నిగ్గు తేల్చింది. ఈ అక్రమ వ్యాపారం తీరు తెన్నులిలా వున్నాయి. దేశీయంగా బొగ్గు ధర టన్నుకు రు.1,250 పలుకుతుండగా ఇ-ఆక్షన్ పద్ధతి ద్వారా ఇది రు.2,500కు పైగా అమ్ముడవుతోంది. దేశీయ వినియోగదారులకు సరఫరా చేసే పేరిట మాఫియా ఈ బొగ్గును కొనుగోలు చేస్తుంది. పర్యావరణాన్ని కాలుష్యం చేయబోమని నమ్మబలుకుతుంది (వాస్తవానికి బొగ్గు కొనుగోలుచేసే కంపెనీలన్నీ కాగితాల మీదే తప్ప వాస్తవంలో మనకు ఎక్కడా కన్పించవు.). సబ్సిడీ రేట్లకు కొన్న బొగ్గును బహిరంగ మార్కెట్‌లో రెట్టింపు ధరకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటుంది. నిరాఘాటంగా సాగిపోతున్న

అక్రమ మైనింగ్ వ్యాపారానికి చెక్ పెట్టేందుకు చర్యలు తీసుకోవాలంటూ సిబిఐ కేంద్రానికి కొన్ని సూచనలు చేసింది. జార్ఖండ్‌తోపాటు ఉత్తరప్రదేశ్‌కు కూడా విస్తరించిన మాఫియా బొగ్గు పరిశ్రమలో భాగమైపోయింది. ఈ రెండు రాష్ట్రాల్లో మాఫియాల కనుసన్నల్లో నడుస్తున్న అక్రమ బొగ్గు రాకెట్‌లో రాజకీయనేతలు, వ్యాపారవేత్తలు పావులుగా మారుతున్నారు. ఇక్కడ తమ ఆధిపత్యాన్ని నిరూపించుకోవటం కోసం తరచూ ఘర్షణలకు దిగుతుండటం కూడా సర్వసాధారణం. తమ వ్యాపారాన్ని నిరాఘాటంగా కొనసాగించేందుకు అటవీ ప్రాంతాల్లో నివశించే ఆదివాసీలపై పడుతున్నాయి. వారికి నయానో భయానో నచ్చచెప్పి వారి నివాస ప్రాంతాల నుండి తరిమికొట్టటం, తమకు ఎదురు తిరిగిన వారిని బెదిరించటం లేదా హత్య చేయటం వీటికి వెన్నతో పెట్టిన విద్య. జార్ఖండ్‌లో ఆదివాసీల హక్కుల పరిరక్షణ కోసం ఉద్యమించిన కేరళ నన్ 'సిస్టర్ వల్సాజాన్' ఇటీవల మాఫియాల చేతుల్లో హత్యకు గురైన విషయం తెలిసిందే.

కర్నాటక రాజకీయ మాఫియా....!

ఉత్తర భారతంలో బొగ్గు గనుల మాఫియా తీరుతెన్నులిలా వుంటే దక్షిణ భారతంలో ఇనుప

ఆదివాసీ హక్కులకై ప్రాణత్యాగం

బీహార్, జార్ఖండ్, బెంగాల్ రాష్ట్రాలతో మిళితమై వున్న కోల్ బెల్ట్‌లో ఆదివాసీల హక్కుల పరిరక్షణకు ప్రాణ త్యాగం చేసిన ధీరవనిత సిస్టర్ వల్సా జాన్. తాను పుట్టిన చోటికి కొన్ని వందల కిలోమీటర్ల దూరంలో స్వయం ప్రకటిత ప్రవాస జీవితాన్ని గడుపుతున్న ఆమె తన జన్మస్థలాన్ని చూడాలనుకుంది. తనకు మైనింగ్ మాఫియాల నుండి ప్రాణగండం వుందని ఆమె భయపడిన రీతిలోనే వల్సా హత్యకు గురైంది. నవంబర్ నెల 15వ తేదీ ఉదయం దాదాపు 25-30 మంది అగంతకులు మారణాయుధాలతో పచువారాలోని ఆమె ఇంటిపై దాడి చేసి కిరాతకంగా నరికి చంపారు. పచువారాలోని ఆదివాసీలకు సాయం చేస్తున్నందుకే 'వారు' ఆమెను హత్య చేశారు. పచువారా వదిలి వెళ్లిపోవాలని లేకుంటే ప్రాణాలు తీస్తామని మైనింగ్ మాఫియాకు చెందిన గూండాలు ఆమెను పలుమార్లు హెచ్చరించారు. తనకు మైనింగ్ మాఫియా నుండి ప్రాణగండం వుందని, తనకు రక్షణ కల్పించాలని ఆమె పలుమార్లు పోలీసులకు మొరపెట్టుకుంది. 52 ఏళ్ల క్రితం దక్షిణ భారత దేశంలోని కేరళలో జన్మించిన సిస్టర్ వల్సా 24 ఏళ్ల వయస్సులో సిస్టర్స్ ఆఫ్ ఛారిటీ ఆఫ్ జీసెస్ అండ్ మేరీ సంస్థలో సభ్యురాలిగా చేరింది. ఆమె నివశిస్తున్న ప్రాంతంలోని సంథాల్ తెగకు చెందిన ఆదివాసీల భూములను ఏడేళ్ల క్రితం ఒక ప్రైవేటు కోల్ కంపెనీ లాక్కుని వారిని తరిమికొట్టింది. అది ఈ ప్రాంతంలో అందరికీ తెలిసిన విషయమే. భారత్‌లోని ఆదివాసీ ప్రాంతాల్లో పరిమిత వనరులతో నివశిస్తున్న ఆదివాసీలకు, భారీ పెట్టుబడులతో ఈ ప్రాంతాన్ని కబళించేందుకు వచ్చిన బడా కార్పొరేషన్లతో ఇటువంటి పోరాటాలు వందలాదిగా చోటు చేసుకున్నాయి. తమ భూముల కోసం ఉద్యమిస్తున్న సంథాలీలకు సిస్టర్ వల్సా అండగా నిలిచారు. ఈ ఉద్యమంలో పాల్గొన్న ఆమెను 2007లో ప్రభుత్వం అరెస్ట్ చేసింది. ఉద్యమధాటికి దిగివచ్చిన ప్రైవేటు కోల్ కంపెనీ పానమ్ కోల్ లిమిటెడ్ సంస్థ ఆదివాసీలకు పరిహారం చెల్లించేందుకు ఒక ఒప్పందాన్ని కుదుర్చుకుని ఓపెన్ కాస్ట్ కోల్‌మైన్‌ను తవ్వనారంభించింది. అయితే ఈ ఒప్పందంలోని షరతులను మాత్రం గాలికొదిలేసింది. ఈ ఏడాది మరో కొత్త సంథాలీ ప్రాంతంలో తన కార్యకలాపాలను కొనసాగించేందుకు సిద్ధమవుతున్న ఈ కంపెనీని సిస్టర్ వల్సా, ఆమె సంథాలీ మద్దతు దారులు అడ్డుకున్నారు. వల్సాజాన్ హత్యకేసులో పచువారా గ్రామానికి చెందిన ఏడుగురు వ్యక్తులను పోలీసులు అరెస్ట్ చేశారు. వల్సా హత్యకు గురయ్యే ముందురోజు ఆమె తన ఇంటిలో పనిమనిషి పచువారా గ్రామంలో అత్యాచారానికి గురైందని ఫిర్యాదు చేయటం ఈ కేసులో కొత్త మలుపు. అయితే పోలీసులు వల్సా ఫిర్యాదను నమోదు చేసుకునేందుకు నిరాకరించినట్లు తెలుస్తోంది. వల్సా ఇంటి పనిమనిషిపై అత్యాచారానికి పాల్పడిన రేపిస్ట్ అడ్విన్ ముర్ము అనే వ్యక్తితో పాటు మరో ఆరుగురిని శనివారం అరెస్ట్ చేసినట్లు పోలీసులు చెప్పారు. వల్సా తనతో పాటు ఇంటిలో వుంటున్న పనిమనిషిని అమ్రపారా పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లి ఫిర్యాదు చేశారని, అయితే దానిని నమోదు చేసుకునేందుకు తాము నిరాకరించామని అధికారులు చెప్పారు. అనంతరం ఆమె పాకూర్ డిప్యూటీ కమిషనర్‌ను కలవగా ఈ నెల 15న తనను కలవమంటూ ఆయన చెప్పారు. అయితే దురదృష్టవశాత్తు ఆమె గత మంగళవారం వేకువజామున హత్యకు గురైంది. వల్సా హత్యకేసుకు, ఆమె ఇంటి పనిమనిషిపై జరిగిన అత్యాచారానికి ఉన్న లింకుపై పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ఈ నెల ఏడవ తేదీన ఎర్నాకులం నుండి వల్సాజాన్ ఇక్కడికి తిరిగి వచ్చిన తరువాత అనేక సంఘటనలు చోటు చేసుకున్నాయని, వాటిపై దర్యాప్తు జరగాల్సిన అవసరం వుందని డిఐజి ఓరాన్ వివరించారు. పచువారా గ్రామంలో ఒక వర్గం ప్రజలు వల్సాకు వ్యతిరేకంగా మారి ఆమెను ఊరినుండి తరిమికొట్టేందుకు సిద్ధమయ్యారు. ఆమె గ్రామం విడిచి వెళ్లిపోవాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 8న వారు పానం రోడ్‌ను దిగ్బంధించారు. అయితే పానం కంపెనీ జోక్యంతో ఈ దిగ్బంధాన్ని విరమించుకున్నారు. ఈ పరిస్థితుల నేపథ్యంలో గ్రామస్తులు వల్సాజాన్‌కు ఎందుకు వ్యతిరేకంగా మారారన్న అంశంపై పోలీసులు ఆరా తీస్తున్నారు.

సిస్టర్ వల్సా జాన్



మహేంద్ర సింగ్

ఖనిజాన్ని కొల్లగొట్టిన రాజకీయ మాఫియా కథ మరోలా వుంది. దక్షిణాదిన తొలిసారిగా అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌లోని వైఎస్ ప్రభుత్వం అండతో కర్నాటకలోని బళ్లారి ప్రాంతంలో ఆంధ్రప్రదేశ్ పరిధిలోని ప్రాంతాలలోనూ మైనింగ్ తవ్వకాలు చేస్తున్న గాలి సోదరులు ఈ మాఫియా అధినేతలు. కర్నాటక, ఆంధ్రప్రదేశ్ మధ్య సరిహద్దు రేఖలను సైతం చెరిపి వేస్తూ అక్రమ తవ్వకాలు సాగించిన ఉల్లం'ఘనులు' వీరు. అడ్డువచ్చిన వారిని అధికారం అండతో బెదిరించటం, అక్కడ లొంగని వారిని డబ్బుతో ప్రలోభపెట్టటం వీరి పని. అధికారం, డబ్బు అండదండలతో వేల కోట్ల రూపాయల విలువ చేసే ఇనుప ఖనిజాన్ని కొల్లగొట్టిన గాలి మాఫియాకు ఇప్పుడు తెర పడింది. ఇందులో అగ్రగామిగా వున్న గాలి జనార్ధనరెడ్డి ఇప్పుడు చంచల్‌గూడా జైలులో ఊచలు లెక్కపెడుతున్నాడు. ఆంధ్రప్రదేశ్‌లోసైతం గాలి మాఫియా తన పంజా విసిరి కడప, అనంతపురం జిల్లాల్లో ఇనుప ఖనిజాన్ని కొల్లగొట్టి సొమ్ము చేసుకుంది.

ఒడిషాలో కార్పొరేట్ మాఫియా....

ఒడిషాలోని పర్వత ప్రాంతాలు, అటవీ ప్రాంతాల్లో నిక్షిప్తమై వున్న బాక్సైట్ ఖనిజ సంపదపై కన్ను వేసిన కార్పొరేట్ మాఫియా వందల కోట్ల రూపాయల మేర అక్రమ

ప్రశాంత్ సహాయ్

తవ్వకాలకు పాల్పడింది. ఇప్పటికీ కియోంఝర్ జిల్లాలో ఖనిజాల లూటీ యదేచ్ఛగా కొనసాగుతుండటం విశేషం. ఈ అక్రమ మైనింగ్ వ్యవహారాలపై స్థానిక గిరిజనులు సైతం ఆయుధాలు ఎక్కుపెడుతున్నా ఒడిషాలోని నవీన్ పట్నాయక్ సర్కారు మాత్రం చెవిటి వాని

మైనింగ్ మాఫియాతో కమలం లింకులు

జార్ఖండ్‌లో బొగ్గు గనులపై గుత్తాధిపత్యం చెలాయిస్తున్న మైనింగ్ మాఫియాతో అధికార బిజెపి, పోలీసు అధికార యంత్రాంగం కుమ్మక్కయింది. ఇందుకు సంబంధించిన సమగ్ర విజిలెన్స్ నివేదికను సిపిఐ (ఎం ఎల్) ఎమ్మెల్యే మహేంద్రసింగ్ గత డిసెంబర్‌లో జార్ఖండ్ అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. పోలీసు ఉన్నతాధికారి హజారీ బాగ్ ఎస్పీ దీపక్ వర్మ, బిజెపి సీనియర్ నేతలు, కరుడు గట్టిన మైనింగ్ మాఫియా మధ్య వున్న లింకులను ఈ నివేదిక సమగ్రంగా వెలుగులోకి తెచ్చింది. ఈ నివేదికను ప్రవేశపెట్టిన తనను హతమారుస్తానంటూ దీపక్ వర్మ బెదిరించాడని ఆయన వివరించారు. ఈ నివేదిక పత్రాలను ఎన్నికల కమిషన్‌కు సమర్పించిన మహేంద్రసింగ్ ఎస్పీ దీపక్ వర్మ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ వ్యవహారం అంతా జార్ఖండ్ ప్రభుత్వానికి, బిజెపి తీవ్ర ఇబ్బందికరంగా పరిణమించటంతో మహేంద్ర సింగ్ నోరు మూయించేందుకు విఫల ప్రయత్నాలు చేశారు. ఆ ప్రయత్నాలు విఫలం కావటంతో ఆయన్ను కిరాయి గూండాలతో హత్య చేయించారు. ఈ వ్యవహారంపై న్యాయపోరాటం ప్రారంభించిన ప్రముఖ న్యాయవాది ప్రశాంత్ సహాయ్ (అవిభక్త బీహార్ మాజీ ముఖ్యమంత్రి కెబి సహాయ్ మనుమడు)ను హత్య చేయించేందుకు దీపక్ వర్మ కిరాయి గూండాలను వినియోగించారు. విజిలెన్స్ నివేదిక ద్వారా వెలుగు చూసిన అంశాలపై సిబిఐ దర్యాప్తు చేసింది. ఈ దర్యాప్తు ఫలితాల ఆధారంగా బిజెపి రాష్ట్ర నేత ఉపేంద్ర రాయ్, జైల్ కానిస్టేబుల్ శ్రీనివాస్ శర్మలను అరెస్ట్ చేసింది. దీపక్‌వర్మపై కేసు విచారణకు హాజరు కాకుండా వుండేందుకే ప్రశాంత్ సహాయ్‌ను చంపించినట్లు వారు వాంగ్మూలం ఇచ్చారు. ఉపేంద్రరాయ్ నేతృత్వంలో ఈ హత్యకు పాల్పడిన కిరాయిగూండాలు ముకేష్, తివారీలకు రెండు లక్షల రూపాయలు చెల్లించినట్లు వారు తెలిపారు.



కోల్‌మాఫియాతో తనకున్న సంబంధాలను పోలీసులు, రాజకీయ నేతల మధ్య ముఖ్యంగా అధికార పార్టీ నేతల మధ్య సయోధ్య కుదిరించేందుకు ఉపేంద్రరాయ్ వినియోగించినట్లు సిబిఐ వెల్లడించింది.

మాఫియా అండతో అధికారం



మధు కోడా

చిన్న కూలి స్థాయి నుండి ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగిన జార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి మధుకోడా మాఫియా అండతోనే తన అక్రమాల సామ్రాజ్యాన్ని నిర్మించుకున్నాడు. పశ్చిమ సింగ్‌భమ్ జిల్లా పటాహాటు గ్రామంలో ఒక రైతు కుటుంబంలో జన్మించిన కోడా గ్రామీణ పాఠశాలలో విద్యను అభ్యసించాడు. నగర జీవితం అంటే ఏమిటో అతడికి తెలియదు. దట్టమైన అటవీ ప్రాంతాలు, ఎత్తయిన పర్వతాల మధ్య పుట్టి పెరిగాడు. అతడి తండ్రి ఇండియన్ ఐరన్ అండ్ స్టీల్ కంపెనీలో సామాన్య కూలీ. అయితే కోడా మాత్రం తన తండ్రివృత్తిపై ఆసక్తి చూపే వాడు కాదు. రాజకీయాల్లోకి వచ్చి రాష్ట్రాన్ని ఏలాలన్నది అతడి చిరకాల వాంఛ. అయితే గత్యంతరం లేని పరిస్థితుల్లో తన తండ్రి వృత్తినే స్వీకరించిన కోడా 1990ల వరకూ దానిలోనే కొనసాగాడు. ఆ తరువాత 1994లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ టికెట్ నిరాకరించటంతో బిజెపిలో చేరాడు. 2000 సంవత్సరం బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి టికెట్ సంపాదించి శాసనసభకు ఎన్నికై జార్ఖండ్ వేరుపడిన తరువాత పంచాయితీరాజ్ మంత్రిగా బాధ్యతలు చేపట్టాడు. తొలి ముఖ్యమంత్రి బాబూలాల్ మరాండీ, తరువాత అర్జున్ ముండా మంత్రివర్గాల్లో కొనసాగిన కోడా కీలక మంత్రిపదవిపై కన్నేశాడు. అతడికి భూగర్భ గనులు, ఖనిజాల మంత్రిత్వశాఖ లభించింది. రాష్ట్రంలోని ఖనిజవనరులపై అదుపునిచ్చే ఈ పదవి కోడాకు అయాచిత వరంగా మారింది. మంత్రిపదవితో తనకు లభించిన విశేషాధికారాలతో అక్రమార్జనకు తెరదీశాడు. తరువాత 2005లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి టికెట్ నిరాకరించటంతో తన స్వస్థలం జగన్నాథ్‌పూర్ నుండి ఇండిపెండెంట్‌గా బరిలోకి దిగి విజయం సాధించాడు. అర్జున్ ముండా నేతృత్వంలో ఏర్పడిన బిజెపి మంత్రివర్గానికి మద్దతిచ్చిన కోడా, ఇతర ఇండిపెండెంట్లు 2006లో మద్దతు ఉపసంహరించుకుని ప్రభుత్వాన్ని పడదోశారు. ముఖ్యమంత్రి పదవిపై కన్నేసిన కోడా కాంగ్రెస్, ఆర్‌జెడి అధినేత లాలూ యాదవ్, గురుజీ శిభుసోరేన్ ఆశీస్సులతో ముఖ్యమంత్రి గద్దెనెక్కాడు. ఆ తరువాత తన రాష్ట్రంలోని ఖనిజ సంపదను యదేచ్ఛగా తరలించి తన అక్రమార్జనతో కోట్లకు పడగలెత్తాడు. దీనికితోడు హవాలా వ్యాపారం కూడా అతడికి కలిసి వచ్చింది. ఇతర దేశాల్లో దాదాపు 8.5 కోట్ల రూపాయల మేర ఖనిజాల్లో పెట్టుబడులు పెట్టినట్లు ఆదాయపు పన్ను, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు సాక్ష్యాధారాలు సంపాదించారు. ఎట్టకేలకు అతడిని అరెస్ట్ చేసి జైలుకు కూడా పంపారు.

ముందు శంఖం ఊదిన రీతిలో వ్యవహరిస్తోంది.

గోవాలో ఇసుక మాఫియా...

గోవాలోని సముద్ర తీర ప్రాంతాల్లో ఇసుకను కొల్లగొట్టి సొమ్ము చేసుకుంటున్న మాఫియాకు ఇటు అధికార, అటు ప్రతిపక్ష రాజకీయ పార్టీల అండదండలు పుష్కలంగా వున్నాయి. తమ అక్రమాలకు ఎదురు తిరిగిన వారిని నిర్దాక్షిణ్యంగా హతమార్చటం, అందుకు సంబంధించిన కేసులను అధికారం అండతో మాఫీ చేసుకోవటం ఈ మాఫియాల నిత్యకృత్యం. ఈ మాఫియా కార్యకలాపాలతో ఇక్కడి పచ్చని పంటపొలాలు, కొబ్బరి తోటలు ధ్వంసం అవుతున్నాయి. అంతేకాక భూగర్భ జలవనరులు కూడా కాలుష్య కాసారాలుగా మారుతున్నాయి. ఇక మన రాష్ట్రంతో సహా, దేశంలోని అనేక రాష్ట్రాల్లో నదీ గర్భాలలో వున్న స్థానిక ఇసుక మాఫియాల సంగతి చెప్పనవసరం లేదు. స్థానిక నేతలు తమ రాజకీయ అవసరాల కోసం ఈ మాఫియాలను పెంచి పోషిస్తూ ప్రభుత్వ ఖజానాకు గండికొడుతున్నారు.

అధికారం అండతో దినదిన ప్రవర్ధమానమవుతున్న ఈ మైనింగ్ మాఫియాలు ఇప్పుడు భారత ప్రజాస్వామ్య వ్యవస్థకే ముప్పుగా పరిణమిస్తున్నాయి. ఈ మాఫియాలు కేవలం సంప్రదాయ గిరిజన మూలాలను, మారుమూల అటవీ ప్రాంతాల్లోని పల్లెలను నాశనం చేస్తున్నాయని భావిస్తే పొరపాటే. ఈ మాఫియాల ధాటికి పర్వతశ్రేణులు, నదులు, జలవనరులు, పర్యావరణం యావత్తు కాలుష్య కాసారాలవుతున్నాయి. వేలాది మంది గిరిజన, ఆదివాసీలను నిర్వాసితులుగా మారుస్తున్నాయి. ఇంతేకాదు ఒక రకంగా ప్రజాస్వామిక వ్యవస్థను శాసిస్తున్న ఈ మాఫియాలు భారత ప్రజాస్వామ్య వ్యవస్థకే ముప్పుగా పరిణమిస్తున్నాయి. ఇందుకు మనకు కన్పిస్తున్న తాజా ఉదాహరణ కర్నాటకలోని గాలి మాఫియానే. తమ స్వప్రయోజనాల కోసం ప్రభుత్వాన్ని కూడా పడగొట్టేందుకు వెనుకాడని అనేక సందర్భాలు ప్రజల కళ్లముందు సాక్షాత్కరించాయి. వీరికి ఆయా పార్టీల అగ్రనేతల ఆశీస్సులు లభిస్తుండటం గమనార్హం. ప్రజాస్వామ్యం అంటూ గొంతు చించుకుంటున్న రాజకీయ పార్టీలూ ఈ మాఫియాలను చేరదీయకండి... రాజకీయ అండతో రాజకీయాల్లోకి ప్రవేశిస్తున్న ఈ మాఫియాలు రాజకీయాన్నే మింగే స్థాయికి చేరుకుంటున్నాయి... తస్మాత్ జాగ్రత్త...! ★



21వ శతాబ్దాన్ని వణికిస్తున్న రోగాల్లో 'ఎయిడ్స్' ఒకటి. తెలిసో, తెలియకో క్షణికావేశంతో జీవితాన్ని నాశనం చేసుకుంటున్న బాధితులు ప్రపంచంలో మిలియన్ల సంఖ్యలో ఉన్నారు. 'ఎయిడ్స్' ప్రాణాంతకవ్యాధి అన్నది ఒకప్పటిమాట. ఇప్పుడు ఒక దీర్ఘకాలిక వ్యాధి మాత్రమే. అనుభవజ్ఞులైన వైద్యనిపుణుల పర్యవేక్షణలో మందులు క్రమం తప్పకుండా తీసుకుంటే నిండు నూరేళ్లూ జీవించవచ్చు. మూడు దశాబ్దాలుగా ప్రపంచాన్ని వణికిస్తున్న ఈ వ్యాధికి చరమగీతం పాడే సమయం దగ్గర్లోనే ఉంది.

ఎయిడ్స్ ఇప్పుడు ప్రాణాంతకం కానేకాదు

పద్మశ్రీ డా॥ కూటికుప్పల సూర్యారావు,
సీనియర్ ఫిజిషియన్ అండ్ హెచ్ఐవి కన్సల్టెంట్.

అమెరికాలో ఇటీవల జరిపిన 'హోప్స్' పరిశోధన ఎయిడ్స్ వ్యాధి నిరోధించటానికి దోహదపడుతుంది. ఈ తాజా పరిశోధనల ప్రకారం హెచ్ఐవి పాజిటివ్ వ్యక్తికి ఇన్‌ఫెక్షన్ కంట్రోలు చేస్తే ఎయిడ్స్ మరణం నుంచి తప్పించవచ్చు. హోప్స్ పరిశోధనలో సిడి4 కణాల సంఖ్య సుమారు 350 ఉండేలా చూసుకోవాలి. సిడి4 కణాలసంఖ్య 351 నుంచి 500 మధ్య ఉన్నప్పుడు ఎఆర్‌టి మందులు తీసుకోవడం ఆరంభిస్తే హెచ్చుకాలం జీవిస్తారని 48వ అంతర్జాతీయ యాంటీ మైక్రోబియల్ సదస్సు వెల్లడించింది. 200 కణాలకంటే తక్కువయ్యేదాకా పట్టించుకోకుండా ఉంటే ఆ దశలో మందులు వాడినా కోలుకోవడం కష్టం. హెచ్ఐవి అని తెలియగానే వైద్య నిపుణుల పర్యవేక్షణలో క్రమం తప్పకుండా హైలీ యాక్టివ్ యాంటీ రిట్రో వైరల్ థెరపీ వాడటం వల్ల జీవితకాలం బతకవచ్చని ప్రఖ్యాత బ్రిటిష్ జర్నల్ లాన్‌సెట్ ఇటీవల ప్రకటించింది.

ఎయిడ్స్ రోగులు జీవితాంతం వాడుతున్న ఎఆర్‌టి మందుల స్థానంలో షార్ట్ కోర్సు హెచ్ఐవి థెరపీని సమర్థవంతంగా వాడగలిగితే "ఫంక్షనల్ క్యూర్" సాధించవచ్చని ఇటీవల మెక్సికో మహానగరంలో జరిగిన 17వ అంతర్జాతీయ సదస్సులో జాతీయ ఎయిడ్స్ పరిశోధన సంస్థ అమెరికా డైరెక్టర్ 'ఆంథోనీఫాసి' పరిశోధనల ద్వారా వెల్లడైంది. ఇది సాధ్యపడితే ఆరు వారాలు లేదా ఎనిమిది వారాల కోర్సుతో హెచ్ఐవి ట్రీట్‌మెంట్ తీసుకుని జీవితాంతం లేకుండా చేసుకోవచ్చని తేలింది. ఇది అందుబాటులోకి వస్తే హెచ్ఐవి రోగులకు పెద్దవరం అవుతుంది. దీంతో పాటు హెచ్ఐవి వైరస్‌ను నిర్మూలించే జన్యు చికిత్స అందుబాటులోకి వచ్చింది. ఇది పూర్తి విజయం సాధిస్తే ఎయిడ్స్ క్యూర్ ఎంతో దూరంలో లేదు.

కొత్తగా రానున్న రిల్పివిరిన్ ఇంజక్షన్ ద్వారా ఎయిడ్స్ నుంచి పూర్తి రక్షణ పొందవచ్చు. ఈ ఇంజక్షన్ 2012 నాటికి మార్కెట్‌లోకి వచ్చే అవకాశముంది. ఆరు నెలలకు ఒకసారి లేదా ఏడాదికి ఒకసారి ఈ ఇంజక్షన్ తీసుకోవడం వల్ల హెచ్ఐవిని నివారించవచ్చు. ఈ వైరస్‌ను పూర్తిగా రూపుమాపే సరికొత్త మందుల రూపకల్పనలో ప్రపంచవ్యాప్తంగా చేస్తున్న అనేక పరిశోధనలు అంతిమ దశకు చేరుకున్నాయి. జనాభాలో అందరికీ హెచ్ఐవి పరీక్షలు జరిపి, పాజిటివ్ నిర్ధారణ అయిన వారికి తక్షణమే ఎఆర్‌టి మందులు ఇవ్వడం ఆరంభిస్తే 2015 నాటికి వ్యాధి పూర్తిగా కనుమరుగవుతుంది. స్విట్జర్లాండ్, జెనీవాలో ఎయిడ్స్ వ్యాధి నిపుణుల కమిటీ ఇటీవల రూపొందించిన మేథమెటికల్ మోడల్ ప్రకారం ఈ నిర్ధారణకు వచ్చింది.

హెచ్ఐవి పాజిటివ్ అనగానే ఇంక పెళ్లికి స్వస్తి, సంతానానికి యోగ్యత లేదు అనుకొనే రోజులకు కాలం చెల్లింది. హెచ్ఐవి ఉన్న వారు కూడా వివాహాలు చేసుకొని సంతోషంగా జీవించేలా మందులున్నాయి. మందులు వాడటం ద్వారా హెచ్ఐవి రహిత సంతానం కలుగుతుంది. పాజిటివ్ వ్యక్తులు వివాహం చేసుకున్నా ఒకరినుంచి ఒకరికి వైరస్ సోకకుండా జాగ్రత్తలు తీసుకోవడంతోపాటు సరైన మందులు వాడటం ద్వారా సాధారణ జీవితం గడపవచ్చు. ఎయిడ్స్‌ను పూర్తిగా నిర్మూలించే దిశగా ఆధునిక వైద్యం పరుగులు తీస్తోంది. ఈ వ్యాధి నివారణకు వస్తున్న కొత్త పరిణామాలపై రోగులకు అవగాహన లేక నిరుత్సాహపడుతున్నారు. ఈ రోగం వస్తే ఎక్కువ కాలం జీవించరని అవగాహన లేని కొందరు వైద్యులు చెబుతుండటంతో అకాల మరణాలు సంభవిస్తున్నాయి.

హెచ్ఐవి పాజిటివ్ అని తెలిసిన తర్వాత క్లినికల్ ఎగ్జామినేషన్, లేబరేటరీ పరీక్షల సాయం తీసుకోకుండా కాలయాపన చేసినా, ఎఆర్‌టి ప్రారంభించినా తగు మూల్యం చెల్లించాల్సి వస్తుంది. ఈ పరీక్షలకు సుమారు రూ.30 వేలు నుంచి రూ.40 వేలు ఖర్చవుతుంది. పరీక్షలు చేయించుకుంటే ఏ మోతాదులో మందులు వాడవచ్చో తెలుస్తుంది. పరీక్షలు చేయకుండా ఎఆర్‌టి వాడితే నెలనెలా వేల రూపాయలు ఖర్చవుతుంది. ఎయిడ్స్ మందుల దుష్ప్రభావానికి ఒళ్లు గుల్ల కావచ్చు. ఎయిడ్స్ రోగులపై పెట్టే డబ్బు వృథా అనే ధోరణి సమాజంలో ప్రచారంలో ఉండటంతో నిరుత్సాహం చెందుతున్నారు.

ఎయిడ్స్‌ను ఆరోగ్యశ్రీ పథకం కింద చేర్చి వైద్యం అందించాలి. అంతర్జాతీయ ప్రమాణాలతో ప్రపంచ ఆరోగ్య సంస్థ సిఫార్సు చేసిన మార్గదర్శక సూత్రాలతో అన్ని పరీక్షలూ జరిపి తదనుగుణంగా వైద్యం అందివ్వకపోతే ఎయిడ్స్ రోగుల హక్కులు ఉల్లంఘించి, మానవహక్కులు ఉల్లంఘించినట్లవుతుంది.

జాతీయ ఎయిడ్స్ పరిశోధనా సంస్థ (నారీ) శాస్త్రవేత్తలు మణిపూర్‌లో హెచ్ఐవి పాజిటివ్ రక్త నమూనాల్లో కొత్త వైరస్‌ను ఇటీవల కనిపెట్టారు. దేశంలో సాధారణంగా ఉన్న హెచ్ఐవి–1, హెచ్ఐవి–2తోపాటు హెచ్ఐవి–1/బి/సి రీకాంబినెంట్ వైరస్‌ను కనుగొనడంతో భారతీయ శాస్త్రవేత్తలకు ఆందోళన కలిగిస్తుంది. ఇండో–మయన్మార్ సరిహద్దులో కొనసాగుతున్న సెక్స్ టూరిజం కారణంగా కొత్త కొత్త వైరస్ పుట్టుకొస్తోందని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. ఎయిడ్స్ రోగులు నియమానుసారం మందులు వాడకపోవడం వల్లే మరణాలు సంభవిస్తున్నాయి. ఎఆర్‌టి మందులను అస్తవ్యస్తంగా వాడటంతో కొత్త వైరస్‌పై సరిగా పనిచేయడంలేదు. డ్రగ్స్ రెసిస్టెన్స్ సమస్యలు తీవ్రమై వ్యాధి తగ్గడంలేదు సరికదా రకరకాల సమస్యలు వచ్చి అత్యంత ప్రమాదకరమైన మల్టీ డ్రగ్ రెసిస్టెంట్ ఎయిడ్స్ ఎపిడెమిక్ దేశంలో తలెత్తే రోజు ఎంతో దూరంలో లేదు.

మన దేశంలో ...

భారతదేశంలో 2.27 మిలియన్ల హెచ్ఐవి రోగులు ఉన్నారు. కొన్ని రాష్ట్రాల్లో వ్యాధి వ్యాప్తి నిలకడగా ఉంది. ఉత్తర భారతదేశంలోని గ్రామీణ ప్రాంతాల్లో సంచార కూలీలు ఈ వ్యాధికి ఎక్కువగా గురికావడం ఆందోళన కలిగించే విషయం. ఆంధ్రప్రదేశ్‌లోని గర్భిణుల్లో ఒక శాతం మేర వ్యాధి వ్యాప్తి ఉండటం ఆందోళన కలిగిస్తుంది. జాతీయ ఎయిడ్స్ నివారణ పథకం మూడవ దశలో 2011 నాటికి భారతదేశంలో మందులు అవసరమయ్యే ప్రతి హెచ్ఐవి రోగికీ తప్పక ఎఆర్‌టి మందులు అందివ్వాలన్న లక్ష్యంతో ఉంది. ★

ఆదర్శాల రామయ్య

చుక్కా రామయ్య... అనగానే ఏ పరిచయమూ అక్కర్లేకుండా ధవళ వస్త్రాల ఉద్యమజీవి రూపం కళ్లముందు సాక్షాత్కరిస్తుంది. రాష్ట్ర విద్యా, ఉద్యమరంగాల్లో ఆయన ప్రసద్ధికెక్కిన తీరు అంతటి గొప్పది. ఐఐటి అనగానే అందరికీ ఆయనే స్ఫురిస్తారు. విద్యారంగం పరిరక్షణకు నినాదమై వినిపిస్తారు. ఆయన నడిచే ఒక విజ్ఞాన సర్వస్వం. సామాజిక అభ్యున్నతికోసం నిత్యం నినదించే ఉద్యమ కెరటం. 83 ఏళ్ల వయస్సులోనూ కంచుకంఠమై మోగే పోరాటతత్వం. రామయ్య జీవిత బాట సాఫీగా సాగిపోయిన రహదారి కాదు. జీవితం నిండా అనేక కష్టాలున్నాయి. అరెస్టులున్నాయి. జైలుశిక్షలున్నాయి. అవన్నీ ఆయన జనంకోసం, సమాజం కోసం ఏరికోరి ఎంచుకున్న దారులు. పదహారేళ్ల ఆవేశపు ప్రాయంలో ఎలా ఉన్నాడో- 80 ఏళ్ల ముదిమిలోనూ అలాగే ఉండడం ఆయన జీవితపు ఔన్నత్యం. యువకుడిగా ఏ ఆశయాలూ విలువలూ నమ్మాడో- జీవితాంతం వాటిని అనుసరించి నడవడం ఆయన గొప్పతనం. రామయ్య జీవితపు విశేషాలను, విలువలను సంక్షిప్తంగా వివరిస్తూ- డాక్టర్ శంకరమంచి శ్యాం ప్రసాద్ వెలువరించిన పుస్తకం 'ఉద్యమ జీవి చుక్కా రామయ్య.' ఉద్యమజీవిగా, ఉత్తమ ఉపాధ్యాయుడిగా, మానవతావాదిగా, సామ్యవాదిగా, విలువల ఖజానాగా, నిక్కచ్చితనం మూర్తీభవించిన అత్యుత్తమ వ్యక్తిగా రామయ్య వెలుగొందిన తీరును ఈ పుస్తకం కళ్లకు కట్టిస్తుంది. 62 పేజీల ఈ చిన్ని పుస్తకంలో ఆయన గురించి ఎన్నో విషయాలు తెలుసుకోవొచ్చు. 'ఆదర్శాల రామయ్య' పేరిట ఈ పుస్తకానికి ప్రముఖ పాత్రికేయులు పొత్తూరి వెంకటేశ్వరరావు ముందుమాట రాశారు.

రామయ్య తెలంగాణా పోరాటంలో నినాదమై మోగాడు. జైలుకెళ్లాడు. చదువును ఎప్పుడూ మరవలేదు. అదే ఆయనకు ప్రత్యేకతను తెచ్చి పెట్టింది. ఉపాధ్యాయుడయ్యాడు. లెక్కలు ఎంత సులభంగా చెప్పొచ్చో ఆచరణలో చూపించాడు. మట్టిలో మాణిక్యాలను అనేకం వెలికితీశాడు. విద్యార్థులకు ప్రియమైన రామయ్య మాస్టారు అయ్యాడు. 1984లో ఐఐటి శిక్షణాసంస్థను ప్రారంభించారు. ఐఐటి రామయ్యగా పేరొందారు. అయినా, ఆయన విద్యావ్యాపారం చేయలేదు. ఎన్నో ఒత్తిళ్లూ బెదిరింపులూ ఉన్నా విలువలు వదులుకోలేదు. రాష్ట్రానికొక గుర్తింపు తెచ్చారు. దేశవిదేశాల్లో స్థిరపడ్డ వేలాదిమంది విద్యార్థులే ఆయన తరగని ఆస్తి. విద్య, విద్యార్థులు, విద్యారంగ పరిరక్షణ ... అన్నిటికన్నా రామయ్యకు ప్రాణం. అవి ఆయనకు ప్రియమైన వ్యాపకాలు. తన దగ్గర శిక్షణ పొందిన ఓ విద్యార్థి ఐఐటిలో ర్యాంకు పొంది, ఇంటర్మీడియట్లో ఫెయిలైతే విలవిల్లాడిపోయారు. అప్పటికి అమల్లో లేని రీ వాల్యుయేషన్ పద్ధతిని పోరాడి సాధించారు. పరీక్షాపత్రం దిద్దడంలో జరిగిన తప్పిదమే ఆ విద్యార్థి తప్పటానికి కారణమని రుజువైంది. విద్యారంగంలో ఇలాంటి కొత్త మార్పులు ఎన్నింటికో కారణమయ్యారు. రామయ్య గారి వ్యక్తిత్వానికి అద్దం పట్టే ఇలాంటి సంఘటనలు మరిన్ని చూడొచ్చు ఈ పుస్తకంలో. చుక్కా రామయ్య గారి జీవితాన్ని, ఉద్యమపథాన్ని మరింత వివరంగా చెప్పే ఆత్మకథ రావాల్సిన అవసరం చాలా ఉంది. అది త్వరలో 'అక్షరాభ్యాసం' పేరిట వస్తుందని ఈ పుస్తకరచయిత చెప్పారు. అది ఆనందం కలిగించే కబురు.

ఉద్యమజీవి చుక్కా రామయ్య, సంక్షిప్త జీవిత చరిత్ర, వెల రూ.35,
ప్రతులకు : రచయిత : డాక్టర్ శంకరమంచి శాంప్రసాద్, ఇంటి నెం : 2-63, పాలకుర్తి (పోస్టు, మండలం), వరంగల్ జిల్లా - 506252. సెల్ : 99891 48305

- శాంతిమిత్ర

కొత్త పుస్తకాలు

ఓ ధీశాలి గాథ



1973లో నవలను మనమీనాడు సమీక్షించాలీ అంటే ఇప్పటి కాలాన్ని లెక్కలోకి వేసుకోనేకూడదు. ఆనాటి పరిస్థితుల్ని అర్థంచేసుకుంటేనే ఆ నవల్లో లీనంకాగలం. అందులోనూ ఇది బహుమతి పొందిన నవలకూడాను! ఇది నాయుని కృష్ణమూర్తి కలం నుండి జాలువారిన కురులు కాదు కాదు... 'యామినీకుంతలాలు'. అంటే చీకటంత నల్లని కురులు... పేరులోనే చక్కని భావుకత్వం. మరి నవల.?! ముందు చెప్పుకున్నట్లుగానే ఈ నవల చదువుతుంటే ఆ కాలపు సినిమా చూస్తున్న అనుభూతి. అందమైన పే..ద్ద భవంతి. అందులో అన్నివిధాలా నష్టపోయినా ఆత్మవిశ్వాసమే ఆలంబనగా జీవించే నవలానాయిక నీరజ. అక్కడకు తన నెత్తిమీదున్న కష్టాలకు చావే పరిష్కారం అనుకుంటూ అడుగుపెట్టిన రాజేశ్వరరావు. నీరజకు గురుతుల్యులైన దక్షిణామూర్తి పంపించగా అక్కడకొచ్చిన రాజు ముందు తన గతాన్ని పరుస్తుందా కుంతల (అందమైన కురులున్న యువతి). ఇల్లుపట్టని తండ్రి, చదువుతప్ప అన్నీ పట్టించుకునే తమ్ముడు, చంచల మనస్కురాలైన చెల్లెలు- ఆమె తిప్పలు, బాధ్యతల ముందు నీరుకారిపోయిన నీరజ ప్రేమాయణం, అది తెలిసీ నీరజను గుండెల్లో నిలుపుకున్న మధుమూర్తి అంతరంగం, అనుకోనివిధంగా నీరజకు దక్కిన మధు ఆశ్రయం- అతని అకాలమరణం, అవిసిపోయిన నీరజకు పక్షవాతం, ఆపై చెల్లెలి గుర్తుగా మిగిలిన బిడ్డ పెంపకం... ఇన్ని అగడ్తల మధ్య ఆర్తనాదాలను మదిలోనే అదుముకుంటూ... బతకాలనుకునే నీరజ వ్యక్తిత్వానికి రాజేశ్వరరావు అచ్చెరువొందుతాడు. అతని మనసులో జీవితంపట్ల ఆశ తిరిగి చిగురిస్తుంది. వెరసి వీరి గాథ మనకో పాఠం. కష్టాలకు వెన్నుచూపడం కాదు, జీవితాన్ని పోరాడి గెలవాలి. పెద్ద గీతముందు చిన్న గీత కనిపించదు. మనకన్నా బాధల్లో ఉన్నవారితో పోల్చుకుంటే మనవి అసలు కష్టాల్లానే అనిపించవు. పైగా మనసుకు ఓ స్వాంతన కలుగుతుంది. అదే ఈ నవల సారాంశం. సరళమైన భాష చదువరులను ఇబ్బందిపెట్టదు. కాకుంటే, ఈ కాలంలో ఈ పుస్తకం కొని చదవాలీ అంటేనే... కొద్దిగా కష్టం!

యామినీకుంతలాలు, రచయిత: నాయుని కృష్ణమూర్తి,
పేజీలు: 182, ధర: 70/-, ప్రచురణలకు: విఎన్ఆర్ బుక్ వరల్డ్.

- కె. అరుణ



ఎర్రజెండా రెపరెపల్లో
పోరాట వారసత్వం
ఈడ్పుగంటి నాగేశ్వరరావు
పేజీలు : 80, వెల : 35/-
ప్రతులకు :
విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, విజ్ఞాన భవన్, 4-1-435, బ్యాంక్ స్ట్రీట్, హైదరాబాద్, మరియు విశాలాంధ్ర అన్ని బ్రాంచీలు.



SURE INGREDIENTS FOR SELF IMPROVEMENT
Singaraju Subba Rao,
Chekuri Sriram
pages:110, price : 60/-, for
capies : All book shops

వికాసం

వయసుతో నిమిత్తం లేకుండా ప్రతి ఒక్కరికీ ఎదురయ్యే సమస్య 'అనారోగ్యం'. నిత్యం చేసుకునే విధులకు అడ్డంకిగా శరీరావయవాలు మొరాయించినప్పుడు మనకు ఏదో అనారోగ్యం ఉందని తెలుసుకుంటాం. 'ఆ...డాక్టర్ దాకా ఏం వెళతాం? ఏదో ఒక మందు మింగేద్దాం అనుకోవడం' మామూలుగా జరుగుతుంటుంది. ఉదాహరణకు తలనొప్పి, జలుబు, జ్వరం అనగానే టీవీ ప్రకటనల్లో చూపించే ఏదో ఒక మందుబిళ్ల వేసేసుకోవడం గమనిస్తుంటాం. మనకు మనమే డాక్టర్లైపోయి వైద్యం చేసేసుకుంటాం. కానీ సొంత వైద్యం కొంత మానుకొని వైద్యుని సూచనలు పాటించడం ఎంత అవసరమో ఇవాళ తెలుసుకుందాం.



సొంత వైద్యం కొంత మానుకుని...

- సి.వి. సర్వేశ్వరశర్మ
ఫోన్ నెం: 9866843982
sarma.chavali@gmail.com

వైద్య, ఆరోగ్య పరమైన అంచనాల ప్రకారం మహిళలే ఎక్కువగా సొంతవైద్యానికి సిద్ధపడుతుంటారు. చాలామంది వైద్యుని ప్రమేయం లేకుండా పెయిన్ కిల్లర్లు, స్కిన్ ఆయింట్‌మెంట్లు, విటమిన్ టాబ్లెట్లు, రక్తపోటు అదుపుకు, మధుమేహం తగ్గేందుకు కూడా మందులు వాడేస్తుంటారు.

వీటిలో చాలా మందులు ప్రాణాంతకం కాకపోయినప్పటికీ దీర్ఘకాలం వాడడం వల్ల శరీరానికి హాని చేస్తాయి.

వైద్యులు సూచించిన మోతాదుల్లోనే మందులు వాడాలి. టాబ్లెట్లు కానీ, కాప్సూల్సు కానీ వేసుకోగానే సరిపడా నీళ్లు తాగాలి. అవి నేరుగా కడుపులోకి వెళ్లాలి. నీళ్లు తక్కువ తాగితే

బిళ్లలు గొంతులో ఆగిపోయే ప్రమాదం ఉంటుంది. వీలయినంతవరకు బిళ్లలు, కాప్సూల్సు నీటితోనే వేసుకోవాలి.

వైద్యుడు చెప్పిన డోసులోనే మందులు వాడాలి. ఎక్కువ, తక్కువ డోసులో వాడితే ఆశించిన ఫలితాలు రావు.

వైద్యుడు సూచించిన మేర మందుల కోర్సు పూర్తిగా వాడకపోవడం వల్ల జబ్బు తిరగబెట్టే అవకాశమే కాదు మరల ఆ మందు పనిచెయ్యకపోవడం వంటి ప్రతికూల ఫలితాలు ఎదురు కావచ్చు.

జాగ్రత్తలు తీసుకోవాలి

మందులు కొనుగోలు చేసినప్పుడు వైద్యులు సూచించిన మందు, షాపులో ఇచ్చిన మందు ఒకటో కాదో చూసుకోవాలి.

వైద్యుడు మీకు మందులు రాసి ఇచ్చేముందు అంతకు ముందు మీరు ఉపయోగించిన మందుల వివరాలు చెప్పాలి.

మందు టాబ్లెట్ల ప్యాకింగ్ మీద ఉన్న లేబుల్ చూసి మందు ఎక్స్‌పయిరీ తేదీ చూసుకోవాలి. వైద్యుడు సూచించిన మందు ప్రత్యామ్నాయంగా ఇవ్వబడినదో కాదో సరిచూసుకోవాలి. చీకట్లో మందులు కొనుగోలు చేయకూడదు.

కొనుగోలు చేసిన మందులు చల్లని, చీకటి ప్రదేశాల్లో భద్రపరచుకోవాలి. ఫ్రిజ్‌లో ఉంచడం ఎంతో శ్రేయస్కరం.

బెడ్‌ల్యాంప్, సూర్యరశ్మికి దూరంగా మందులు ఉంచాలి. మందులు ఎప్పుడూ అలవాటు పడిన షాపులోనే కొనుగోలు చేయాలి.

డాక్టర్ మందు వాడమని రాసి ఇచ్చినప్పుడు దానికి సంబంధించిన పూర్తి వివరాలు డాక్టర్‌ను అడిగి తెలుసుకోవాలి. ఆ మందు ఎందుకు ఇచ్చారు? ఎన్నాళ్లు వాడాలి? దానివల్ల సైడ్ ఎఫెక్టు ఉంటుందా? ఎలా వాడాలి? వంటి విషయాలు తెలుసుకోవాలి.

గుర్తుంచుకోండి!

ఏ మందు సేవించినా అది వెంటనే రక్తంలో కలిసి శరీరం అంతా వ్యాపించి దాని ప్రభావం చూపుతుంది. మందుబిళ్లలే కాదు ఇంజెక్షన్లు, కళ్లలో ముక్కులో వేసుకునే చుక్కల మందు, క్రీము, ఆయింట్‌మెంట్లు... ఇవన్నీ జబ్బు చేసిన భాగంపైనే కాక మొత్తం శరీరమ్మీద తమ ప్రతాపాన్ని చూపుతాయి.

వృద్ధుల విషయంలో శరీరాంతర్భాగాల పనితీరు మందగించి ఉంటుంది. కాలేయం, మూత్రపిండాల పనితీరు నెమ్మదిస్తుంది. అందువల్ల వీరు తక్కువ డోసులో ఎక్కువ కాలవ్యవధి ఔషధాలు తీసుకోవలసి వస్తుంది.

పాలిచ్చే తల్లులు మందులు వేసుకుంటే వాటి సారం పాల ద్వారా శిశువుకు చేరుతుంది. ఒక్కొక్కప్పుడు అది బిడ్డపై దుష్ప్రభావం చూపుతుంది. అందుకే బిడ్డకు పాలిచ్చిన తర్వాత మందులు వేసుకోవడం ఉత్తమం. ఏ విషయమైనా వైద్యుని సలహా తీసుకుని పాటించాలి.

కొన్ని రకాల మందులు వాడకం వల్ల

శరీరానికి మత్తు వస్తుంది. శరీరం మనిషికి తెలియకుండానే వణుకుతుంది. చిరాకు, అసౌకర్యంగా ఉంటుంది. ఇటువంటి అవలక్షణాలు ఏర్పడుతుంటే జాగ్రత్తగా వుంటూ వెంటనే వైద్యుడిని సంప్రదించాలి.

మందుల విషయంలో భయంకరమైన సమస్య నకిలీ మందులు. వీటివల్ల ప్రాణాపాయం కూడా ఉంట్టుంది. అందుకే మందు సరైనదో, నకిలీదో చూసుకోవాలి.

లైంగిక శక్తికి హాని

కొన్ని వ్యాధుల చికిత్సకోసం ఉపయోగించే మందులు రోగి లైంగిక జీవితం మీద దెబ్బతీయవచ్చు. లైంగిక వాంఛ తగ్గడం, లైంగిక సామర్థ్యాన్ని తగ్గించడం వంటి దుష్ఫలితాలు ఎదురవుతాయి.

ఇలా లైంగిక శక్తి దెబ్బతినడానికి చాలా కాలం పట్టొచ్చు. నెలలు, సంవత్సరాలు కూడా పట్టొచ్చు.

రోగులు తమలో కనిపించే లైంగిక లోపాలకు కారణం తాము వాడుతున్న మందులని



తెలియక మానసికంగా ఎంతో ఆందోళన చెందుతుంటారు. కొందరి విషయంలో సంసారజీవితం తీవ్రంగా ప్రభావితం అవుతుంది.

లైంగికంగా దెబ్బతీసే మందులు చాలా విలువైనవి కావచ్చు. అవి వాడకపోతే రోగికి తీవ్రమైన హాని కలగొచ్చు. పైగా లైంగిక దుష్ప్రభాలు చాలా అరుదుగా కన్పించొచ్చు.

చాలామంది రోగులు తమ లైంగిక విషయాలు బయటకు చెప్పుకోలేక తమలో తామే కుమిలిపోతూ ఉంటారు.

వైద్యులు ప్రిస్క్రైబ్ చేసే మందు దుష్ప్రభావాల గురించి రోగికి చెప్పరు. అటువంటి దుష్ప్రభావాలు వెంటనే కన్పించకపోవడం వల్ల చెప్పరు.

ఇలాంటి విషయాలు చెబితే రోగి ఆ మందులు వాడడానికి ఇష్టం చూపకపోవచ్చు. అయినా రోగులకు ఇటువంటి మందుల గురించి కొంత అవగాహన అవసరం. అందుకే వాటి గురించి తెలుసుకుందాం.

లైంగిక శక్తిని దెబ్బతీసేవి!

నిద్రమాత్రలు : ఆల్‌ఫ్రజోలాం, డయిజీపాం, క్లోరో డయాజెపాక్సైడు వంటి నిద్రమాత్రలు

యాంటి డిప్రెసెంట్‌లు: ఫ్లోక్సెటిన్ హైడ్రోక్లోరైడ్, ఎమిట్రిటైలిన్, హైడ్రోక్లోరైడ్ మొదలైనవి. ఈ సమస్యకు మందుల మీద ఆధారపడడం కన్నా వ్యాయామ, బిహేవియర్ థెరపీలను ఆశ్రయించడం మంచిది.

రక్తపోటు మందులు : ప్రొప్రనలాల్, మెథిల్‌డోపా, క్లొనిడిన్ హైడ్రోక్లోరైడ్ మొదలైనవి. ఈ మందులు గాక ప్రత్యామ్నాయ మందులు వాడడం మంచిది.

కడుపులో పుళ్లమందులు : సిమెటెడిన్ అనే

మందు సాధారణంగా వాడతారు. దుష్ప్రభావాలు తక్కువ కలిగిన ఇతర మందులు, యాంటీబయాటిక్స్ వాడడం ఉత్తమం.

ఆకలి తగ్గే మందులు : స్థూలకాయం తగ్గడానికి ఆకలి తగ్గే మందులు వాడుతుంటారు. ఈ మందులు వాడడం కన్నా ఇతర పద్ధతుల్లో స్థూలకాయం తగ్గేందుకు ప్రయత్నించడం వాంఛనీయం.

తలనొప్పి మందులు: ముఖ్యంగా పార్శ్వపు తలనొప్పి నివారణకు ప్రొప్రనలాల్ కూడా వాడుతుంటారు. దీని నివారణకు ఇతర పద్ధతులు పాటించడం మేలైన విధానం.

కుటుంబ నియంత్రణ కోసం ఉపయోగించే కొన్ని హార్మోన్లు కూడా లైంగిక వాంఛను తగ్గిస్తాయి.

మందుల విషయంలో కొంత అవగాహన కల్గిఉంటే రోగనివారణతో పాటు సుఖమయ దాంపత్య జీవితం గడపగల్గుతారు. ★





అవేంటో తెలుసా

ఫ్రెండ్స్... కింద కొన్ని వస్తువులున్నాయి చూశారుగా. వాటిని ఇంగ్లీషులో వరుసగా చదవండి. వీటిలో కొన్ని పేర్ల చివరి ఉచ్ఛరణ ఒకేలా అనిపిస్తుంది. అవేంటో చెప్పండి.



జవాబు: reel-wheel, hat-cat, socks-box

తెలుసా?

బుజ్జాయిలూ... కిందున్నవేంటో తెలుసు కదా. పాండా, కమలం. ఇవి రెండు రెండు దేశాల జాతీయ జంతువు, పుష్పం. అయితే ఏఏ దేశాలకు చెందినవో గుర్తుపట్టండి.



జవాబు: 1. చైనా, 2. ఈజిప్టు

దాగిన వస్తువులు

పిల్లలూ... కింది బొమ్మలో కొన్ని వస్తువులు దాక్కున్నాయి. వాటి పేర్లు కూడా ఇక్కడే ఇచ్చాం. మీరేం చేయాలంటే ఆ వస్తువులన్నీ ఎక్కడున్నాయో గుర్తుపట్టి సున్నా చుట్టండే. అవేంటో తెలీకపోతే మా జవాబు చూడండి.

accordion	crayon	flashlight battery	milk carton	postcard	world globe
calendar	diploma	homework assignment	open book	spiral notebook	
coloring book	drinking stra	map of the United States	pizza box	student desk	



క్విజ్‌మాస్టర్

ఎ. మన శరీరంలో నరం, ఎముక లేని భాగమేది?

బి. నాలుక మీద ఉండే రుచి మొగ్గలు ఏ భాగంలో ఏ రుచిని తెలుపుతుంది?



- రాజుపాలెం అశోక్,
4వ తరగతి, గుంటూరు.

జవాబు: ఎ. నాలుక, బి. 1. తీపి, 2. ఉప్పు, 3. పులుపు, 4. చేదు.

ఏంటది?

పిడుగులూ... కింద కొన్ని పండ్లు వున్నాయిగా. వాటిలో ఒకటి మిగతా వాటిలో కలవకుండా భిన్నంగా ఉంది. అదేంటో చెప్పండి.



విహంగం

బంతిలా ఎగిరే పక్షి

హాయ్... ఈ వారం మనం చెప్పుకోబోయే పక్షి పేరు చాతక పక్షి. ఇది పిచ్చుక కంటే కొంచెం చిన్నగా, పొగ నలుపులో ఉంటుంది. గొంతు తెల్లగా, తోక పొట్టిగా చతురస్రాకారంలో ఉంటుంది. రెక్కలు చాలా పెద్దగా ఉంటాయి. కానీ సన్నగా, పొడుగ్గా చివర చివర మొనదేలి ఉంటాయి. అందువల్లేనేమో ఎంతసేపైనా అలుపు లేకుండా వేగంగా ఎగురుతుంది. గుంపులో తిరుగుతుంది. రెక్కల పురుగులను వేటాడి తింటుంది. సాయంత్రం పూట గుండ్రంగా తిరుగుతూ, పైకీ కిందికి బంతిలాగ ఎగురుతుంది.

రాయడం - చదవడం



అమ్మ : ఏం రాస్తున్నావు బాలు?

బాలు : గోపీకి ఉత్తరం రాస్తున్నానమ్మా!

అమ్మ : నీకు ఉత్తరం రాయడం రాదుగా. ఎలా రాస్తున్నావు?

బాలు : గోపీకి చదవడం ఎలాగో తెలీదుగా!

ఆరోగ్యం

పండు : నాన్నా! గొంగళి పురుగులు ఆరోగ్యానికి మంచివా?

తండ్రి : ఛీ భోజనం చేస్తున్నప్పుడు అలాంటి పురుగుల్ని ఎందుకు గుర్తు చేస్తావు. అవంటే నాకసహ్యం.

తల్లి : ఏరా పండు! ఎందుకలా అడిగావు?

పండు : అమ్మా! మరే ఇందాక నాన్న తిన్న సాండ్‌విచ్‌లో గొంగళిపురుగు కూడా ఉంటేనూ.

చలి

సుబ్బు : మా ఊళ్లో ఎంత చలంటే పన్నెండు దుప్పట్లు కప్పుకుంటే గానీ చలి ఆగదు.

బోసు : ఓస్ అంతేనా!? మా ఊళ్లోనైతే ఆవులు ఇలా పాలిస్తాయో లేదో వెంటనే పాలన్నీ ఐస్‌క్రీంలా గడ్డగడతాయి.

- ఎ.ఎస్.నాగరాజు,
విజయనగరం.



హ్హా..హ్హా



నే ర్చు కుం దాం



మాటల కోట - 78

రూపకల్పన : కొమ్మాలపాటి



అడ్డం

1. ఏ దేశాన్ని ఆర్థిక సమస్యల నుంచి బయటపడేయలేక బెర్లస్కోనీ ప్రధాని పదవి నుంచి తప్పుకున్నాడు (3)
3. రాముడి చేతిలో మరణించిన వానరరాజు (2)
4. మహాకవి (2)
6. ఇది లేని ఇల్లు వృథా (3)
9. చంద్రగుప్త మౌర్యుని తల్లి. ఈమె పేరు మీదే 'మౌర్య' సామ్రాజ్యాన్ని స్థాపించాడు (2)
11. జయసుధ, మోహన్‌బాబు జంటగా నటించిన చిత్రం. హీరో ప్రశాంత్ భార్య పేరు కూడా అదే (4)
13. అటునుంచి 'ఖాళీ' (2)
15. ఎర్రటి కడ్డీతో పెట్టేది (2)
16. నవ్వడమేనండీ. పకపక కాదు సుమా! (4)
18. రాసి కంటే ఇదే ముఖ్యం (2)
20. ఇంగ్లీషు దేశాల్లో కరెన్సీ. పెన్ను మాత్రం కాదు (2)
21. 'బాషా' చిత్రంలో రజనీకాంత్ పేరు (3)
22. చెడు (2)
23. మాల్ వున్న చేతి గుడ్డ (3)
25. పవిత్రురాలు (3)
27. నాన్న (1)
28. రాజకీయ నాయకులు నోరు తెరిస్తే చాలు వినిపించే మాట (4)
29. శ్రీముఖులు (4)

నిలువు

1. 'గాలి' బ్రదర్స్ తవ్వుకున్న ఖనిజము (3)
2. 366 రోజులు వచ్చే సంవత్సరం (2)
3. తగవు పెట్టుకునేవాడు. కోర్టు పరిభాషలో (2)
5. ఓఎంసీ కేసులో సిబిఐ ప్రశ్నలను ఎదుర్కొంటున్న ఐఎఎస్ ఆఫీసర్ (3)
7. పేరు (2)
8. 'రూట్స్' నవలను అనువదించింది (4)
10. నాగభూషణం నటించిన ప్రముఖ నాటకం (5)
12. తీగ (2)
14. అమ్మ (1)
17. 'అద్భుతం' జాతీయ భాషలో (3)
18. అర్థవంతమైన పదాల కూర్పు (2)
19. అలెక్స్ హేలీ ప్రసిద్ధ నవల తెలుగులో (5)
22. నీళ్లు (2)
24. మూల గ్రంథము (3)
25. పట్టణము (3)
26. పేదలు కూర్చోవడానికి వాడేది. ఈతాకులతో అల్లేది (2)

మాటలకోట - 77 జవాబు

1 ఉ	2 ద	3 జ	ము		4 రా	య	5 బా	6 రి
7 సి	రి	యా		8 ఆ	జ్యం		9 బా	వ
రి			10 మా	రు		11 న		ట
	12 సం	తం	13 వ		14 క	మ	లం	
ట	15 తో		16 టి	క్	టి	క్		17 వా
	షం	18 రో		19 కు	క		20 కా	ల
21 మ		జ్	22 హ			23 కా	ర్తీ	కం
24 కు	క్షి		25 వా	స	26 వు	డు		
టం		27 ఎ	లా		ళ్లి		28 గం	గ

సన్నాయి

కొడుకు: నాన్నా! నాన్నా! నాకు సన్నాయి నేర్చుకోవాలనుంది. కొనిపెట్టవా?

తండ్రి: వద్దురా! వేళాపాళా లేకుండా వాయిస్తే చిరాకు.

కొడుకు: అబ్బే మీరంతా నిద్రపోయాక వాయిస్తాగా.

హ్హ... హ్హ...

మలుపు

ప్రచురణకర్త: ఏంటయ్యా ఇది? మీ కథల్లో దాదాపు ప్రతి పేరాలోనూ స్కూటర్ మలుపు తిరిగింది. కారు మలుపు తిరిగింది. అతను మలుపు తిరిగాడు లాంటి వాక్యాలు కనిపిస్తున్నాయి!

కథకుడు: అదేంటిసార్...కథల్లో మలుపులుండాలని మీరే కదా అన్నారు.

కుట్ర

అనగనగా ఓ అడవి. ఆ అడవికి సింహం రాజుగా ఉండేది. అది తన రాజ్యంలోని జంతువులన్నింటినీ ఎంతో బాగా చూసుకునేది. ఆ సింహం దగ్గర మంత్రిగా నక్క ఉంది. దానికి ఎప్పటినుండో రాజు కావాలని కోరిక. అదే అడవిలో ఉన్న ఓ కోతి జిత్తులమారి నక్క బుద్ధి పసిగట్టింది.

ఓ రోజు నక్క దగ్గరికి వెళ్లి "నక్కబావా! నీకున్న తెలివితేటలకి రాజువు కావాల్సింది. కానీ మంత్రిగానే మిగిలిపోయావు. అయినా మన రాజుకు నీ తెలివితేటలు ఎక్కడున్నాయి? నీ సలహా లేందే కాలు కూడా కదపలేడు. అలాంటి రాజు వదిలేసిన మాంసాన్ని ఎంతకాలం తింటావు? నువ్వే రాజువైతే ఈ అడవే నీదవుతుంది. నీకు ఏ జంతువు కావాలంటే దాన్ని, ఎప్పుడు కావాలంటే అప్పుడు తినేయొచ్చు" నక్కని రెచ్చగొట్టే ధోరణిలో మాట్లాడింది కోతి.

"నాకూ రాజుని కావాలనే ఉంది. కానీ అందుకు నా బలం సరిపోదు. సింహాన్ని నేను ఎదుర్కోలేను గదా?" అంది నక్క

"నువ్వు సింహాన్ని చంపాల్సిన పని లేదు. రేపు సింహం వేటకి ఎటువైపు వెళ్తుందో చెప్ప చాలు. మిగతా సంగతి నేను చూసుకుంటాను" అంది కోతి.

"రేపు ఏటి కయ్యల వైపు వేటకి వెళ్దామని చెప్పింది" అంది నక్క

"ఆ మాత్రం సమాచారం చాలు. దూసుకుపోతాను" అంది కోతి.

వెంటనే తుమ్మగూడెం వెళ్లి రోజూ ఆ అడవికి వచ్చే వేటగాణ్ణి కలిసింది. "రేపు ఈ అడవికి రాజైన సింహం ఏటివైపొస్తుంది. కయ్యల దగ్గర కాపేశావంటే సింహాన్ని తేలిగ్గా చంపేయొచ్చు. అది చచ్చిపోయిందంటే నీకు బోలెడు లాభం. అడవిలోని జంతువులన్నీ నీవే. నీకిక తిరుగుండదు" అంది కోతి వేటగాణ్ని ఉత్సాహపరుస్తూ.

మరుసటి రోజు ఏటి కయ్యల దగ్గర వేటగాడు కాపు కాశాడు. చెట్టుమీదకెక్కి బాణం గురిపెట్టి సింహం కోసం ఎదురుచూస్తూ కూర్చున్నాడు. అనుకున్నట్లే సింహం నక్కతో పాటు వచ్చింది. పథకం ప్రకారం నక్క సింహానికి దూరంగా ఉండిపోయింది. సింహానికి మొదటి బాణం తగలగానే నక్క మరింత దూరం పారిపోయింది. వేటగాడు వెంటవెంటనే బాణాలు వేసేటప్పటికి సింహం తప్పించుకోలేక అక్కడికక్కడే చనిపోయింది. వేటగాడు చెట్టుదిగి సింహం దగ్గరికి వచ్చి దాని మాంసాన్ని, చర్మాన్ని ఒలిచి విడివిడిగా మూటగట్టుకుని వెళ్లాడు.

సింహం చనిపోయిన వెంటనే నక్క తనకు తానే అడవికి రాజుగా ప్రకటించుకుంది. కోతినే మంత్రిగా ఏర్పాటు చేసుకుంది.

అప్పటి వరకు అడవి జంతువులకు రక్షణగా ఉన్న సింహం చనిపోవడంతో వేటగాడికి అడ్డూ అదుపూ లేకుండా పోయింది. గతంలో అడవిలోకి వేటకి రావాలంటేనే వేటగాడు భయపడేవాడు. ఇప్పుడు ఏకంగా కాపురాన్నే అడవిలోకి మార్చేశాడు. కనపడ్డ జంతువునల్లా చంపి తోలు, మాంసం నగరానికి తీసుకెళ్లి అమ్ముకుంటున్నాడు. ఆ వేటగాడితో పాటు మరికొంతమంది వేటగాళ్లు కూడా అక్కడికి వచ్చి జంతువుల్ని వేటాడ్డం మొదలుపెట్టారు. చివరికి అడవికి రాజుగా ప్రకటించుకున్న నక్క కూడా వేటగాడి బాణానికి బలైంది. చిన్నగా అడవిలోని జంతువులన్నీ కనుమరగవసాగాయి. చివరికి ముంగీస వంటి జంతువుల మనుగడ కూడా ప్రశ్నార్థకమైంది.

జంతువులన్నీ అంతరించి పోవడం చూస్తున్న కోతికి భయం పట్టుకుంది. నక్కతో తను పన్నిన కుట్ర ఎంతటి ప్రమాదాన్ని తెచ్చిపెట్టిందో కదా అని బాధపడింది. అడవి తిరిగి గతంలోలా ఉండాలంటే ఏం చేయాలా అని ఆలోచించింది. కోతులు, మరికొన్ని జంతువులతో కలిసి ఈ సమస్యకు పరిష్కారం ఏమిటా అని చర్చించాయి. అందులోని పెద్ద కోతి ఓ ఉపాయం చెప్పింది. వెంటనే దాన్ని అమలు చేయాలని మిగిలిన జంతువులన్నీ తీర్మానించాయి.

మరుసటి రోజునుంచి ముందుగా అనుకున్న ప్రకారం చేయసాగాయి. వేటగాళ్లు కనిపిస్తే చాలు జంతువులన్నీ గుంపుగా మీద పడి రక్కడం మొదలుపెట్టాయి. ఇలా కొన్ని రోజులు జరిగే సరికి వేటగాళ్లు భయపడి అడవికి రావడమే మానేశారు.

దాంతో జంతువులన్నీ హాయిగా ఊపిరి పీల్చుకున్నాయి.

- పుప్పాల కృష్ణమూర్తి



వంటింటి నేస్తాలు

ఇంటిని చూచి ఇల్లాలి ఇష్టాయిష్టాలు చెప్పొచ్చు. ప్రతి అంగుళంలో ఆమె మనసు, మమత కనిపిస్తుంది. గుమ్మం దగ్గర నుంచే చూద్దాం. బంతిపూల మాలో, మామిడి తోరణమో స్వాగతిస్తుంది. రంగవల్లికలు ఆహ్వానిస్తాయి. ఎక్కడికక్కడ అలంకరించిన బొమ్మలు, పూల గుత్తులు, కర్టెన్లు, వాల్‌పేపర్లు...ఒకటేమిటి? ప్రతి అంశంలోనూ కళాత్మకత వుట్టిపడుతుంది. ఆఖరకు ఉప్పు పోసుకునే డబ్బా కూడా ఆర్టిస్టిక్‌గానే వుంటుంది.

అలాంటివాటికోసం వారి కనులు వేయికళ్లతో వెతుకుతుంటాయి. కనిపిస్తే మాత్రం కొనకుండా వదలరు. ఇదిగో ఇక్కడ కనిపించేవన్నీ అవే. చూడ్డానికి పింగాణీ బొమ్మల్లా వున్నా... అన్నీ ఉప్పు పోసుకోవడానికి ఉద్దేశించినవే. చెప్పులు, మొక్కజొన్న పొత్తులు, పిల్లులు, కుక్కలు, పచ్చిమిరపకాయలు, పక్షులు, గుడ్లు...రూపాల్లో ఉన్న ఉప్పు డబ్బాలే. కాకపోతే ఇక్కడ వినియోగదార్ల కళాహృదయాన్నే కాదండోయ్! వ్యాపారస్థుల నైపుణ్యాన్ని కూడా అభినందించాల్సిందే.